తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 301 | గురువారం | 03 - 04 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in



# అభివృద్ధి మార్గంలో.. అడ్డంకులు..!

-హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూ వివాదం.. అభివృద్ధికి ఆటంకం
-అభివృద్ధికి కట్టుబడి ఉన్న తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సమీపంలోని 400 ఎకరాల భూమి చుట్టూ జరుగుతున్న వివాదం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. విద్యార్థుల నిరసనలు, న్యాయస్థాన జోక్యం, రాజకీయ ఆరోపణలు ఈ అంశాన్ని సంక్లిష్టంగా మార్చినప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం ఈ భూమిని రాష్ట్ర ఆస్తిగా గుర్తించి, అభివృద్ధి కోసం వినియోగించడంలో తన నిబద్ధతను స్పష్టంగా వెల్లడిస్తోంది. ఈ కథనం వివాదంలోని అన్ని కోణాలను, ముఖ్యంగా బిల్లీ రావు పాత్రను పరిశీలిస్తూ, ప్రభుత్వ దృక్పథాన్ని సమర్థిస్తుంది.

**భూమి వివాదానికి మూలం - ప్రభుత్వ దృక్పథం**
ఈ వివాదం కాంచా గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి చుట్టూ తిరుగుతోంది. 1975లో యూనివర్సిటీకి 2,324 ఎకరాలు కేటాయించినప్పుడు, ఈ భూమి ఆ పరిధిలో లేదని రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. ప్రస్తుతం వివాదంలో ఉన్న భూమి పూర్తిగా ప్రభుత్వ ఆస్తేనని, పరిశ్రమల అభివృద్ధి కోసం తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థకు అప్పగించారని వెల్లడించారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రతి ఎకరానికి 75 కోట్ల రూపాయల విలువ ఉండగా, దీని ద్వారా రాష్ట్రానికి ఆదాయం, వేలాది ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంది.“ఈ భూమి యూనివర్సిటీ సరిహద్దుల్లో భాగం కాదు. ఇది రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం అభివృద్ధి చేయబడుతుంది” అని పరిశ్రమల శాఖ మంత్రి పేర్కొన్నారు.

**బిల్లీ రావు పాత్ర వాస్తవాలు ఏమిటి?**
ఈ వివాదంలో బిల్లీ రావు అనే వ్యక్తి పేరు తరచూ ప్రస్తావనకు వస్తోంది. గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఈ భూమిని బిల్లీ రావుకు కేటాయించారని కొన్ని వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే, తెలంగాణ ప్రభుత్వం ఈ వాదనలను గట్టిగా తోసిపుచ్చింది.“బిల్లీ రావు అనే వ్యక్తికి ఈ భూమిపై ఎలాంటి చట్టపరమైన హక్కులు లేవు. రెవెన్యూ రికార్డుల ప్రకారం ఇది ప్రభుత్వ భూమే” అని ఒక సీనియర్ అధికారి తెలిపారు. గతంలో కొన్ని వ్యాపార వర్గాలు, రాజకీయ నాయకులు ఈ భూమిని ఆక్రమించేందుకు యత్నించినా, ప్రస్తుత ప్రభుత్వం దాన్ని అడ్డుకుని, ప్రజల ఆస్తిని కాపాడే బాధ్యత తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.

**విద్యార్థుల నిరసనలు .. ప్రభుత్వ స్పందన**
మార్చి చివరి వారంలో భూమిపై అభివృద్ధి పనులు ప్రారంభమైనప్పటి నుంచి, విద్యార్థులు నిరసనలకు దిగారు. ఏప్రిల్ 1 నుంచి తరగతులను బహిష్కరించి, ఏప్రిల్ 2న యూనివర్సిటీ తూర్పు గేట్ వైపు ర్యాలీకి ప్రణాళిక రూపొందించారు. ఈ నేపథ్యంలో పోలీసులు నిరసనకారులను అడ్డుకోవడంతో లాఠీచార్జ్ చోటుచేసుకుంది.విద్యార్థులు దీనిని తీవ్రంగా ఖండించినప్పటికీ, ప్రభుత్వం దీనిని శాంతిభద్రతల పరిరక్షణ చర్యగా సమర్థిస్తోంది.“విద్యార్థులు తప్పుడు సమాచారంతో ప్రేరేపితులవుతున్నారు.ఈ భూమి యూనివర్సిటీకి చెందదని రెవెన్యూ రికార్డులు చెబుతున్నాయి. అభివృద్ధిని అడ్డుకోవడం రాష్ట్ర ప్రయోజనాలకు హానికరం” అని ఒక అధికారి వివరించారు.

**న్యాయస్థాన జోక్యం ..చట్టపరమైన బలం**
ఏప్రిల్ 2న తెలంగాణ న్యాయస్థానంలో ఈ భూమికి సంబంధించిన రెండు పిటిషన్లు విచారణకు వచ్చాయి. న్యాయస్థానం ఏప్రిల్ 3 వరకు అభివృద్ధి పనులను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. పిటిషనర్లు ఈ భూమిని అటవీ ప్రాంతంగా పరిగణించాలని కోరగా, రాష్ట్ర న్యాయవాది ఈ వాదనను తోసిపుచ్చారు.“ఈ భూమి అటవీ భూమి కాదు. సమీపంలోనే భారీ భవనాలు, హెలిప్యాడ్‌లు ఉన్నాయి. హైదరాబాద్ నగర పరిధిలో ఎక్కడైనా పాములు, నెమళ్లు కనిపిస్తాయి అందుకే ఇది అడవి అన్న వాదన సరైంది కాదు” అని ఆయన కోర్టుకు వివరించారు. ప్రభుత్వం న్యాయస్థానం ఆదేశాలను గౌరవిస్తూ, తమ చట్టబద్ధమైన హక్కును సమర్థించేందుకు సిద్ధంగా ఉంది.

**రాజకీయ విమర్శలు.. ప్రభుత్వ సమాధానం**
ఈ వివాదంపై విపక్ష పార్టీలు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి.బీఆర్ఎస్ నాయకురాలు ■ మిగతా 5లో..

## సెంట్రల్ యూనివర్సిటీ భూ వివాదం పై ఇప్పటివరకు స్పందించని కేంద్రం ?

ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమి ఐతే కేంద్ర ప్రభుత్వం ఇప్పటికీ నోటీసులు జారీ చేసేదని కొందరు అభిప్రాయపడు తుండటం గమనార్హం. కేంద్రానికి చెందిన ఉన్నత విద్యా సంస్థ భూమిపై ఏదైనా వివాదం తలెత్తితే, నేరుగా యూనివర్సిటీ లేదా కేంద్ర ప్రభుత్వం స్పందించడం సహజం. కానీ, ఇప్పటి వరకు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఎలాంటి నోటీసులు పంపలేదు. ఈ నేపథ్యంలో, ఈ భూమి యూనివర్సిటీకి సంబంధించినదే అన్న వాదన బలహీనంగా మారుతోంది. రెవెన్యూ రికార్డులు తెలంగాణ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండటం, కోర్టులో కూడా ప్రభుత్వ వాదన ప్రాధాన్యం పొందడం చూస్తే, ఇది పూర్తిగా రాష్ట్ర ఆస్తేనని ప్రభుత్వం తీసుకున్న వైఖరి నిజానికి దగ్గరగా ఉందని అనిపిస్తోంది. కేంద్రం నిశ్శబ్దంగా ఉండటం కూడా ఈ వాదనకు బలం చేకూరుస్తోంది.

# రేవంత్ సర్కారు తీరుపై బీసీ వర్గాల ఆగ్రహం!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
బీసీ రిజర్వేషన్ల పెంపుపై కాంగ్రెస్ అనుసరిస్తున్న తీరు ‘గోల్‌మాల్ గోవిందం’ తరహా లో ఉన్నది. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపునకు సంబంధించిన బిల్లులు ఇంకా గవర్నర్ వద్దనే ఉన్నాయి.. వాటిపై ఏ నిర్ణయం తీసుకోలేదు. చట్టంగా మారలేదు. ఆ బిల్లుల అమలు కోసం ప్రభుత్వం కూడా ఎలాంటి జీవో తీసుకురాలేదు.కానీ, ఆ బిల్లులను ఆమోదించాలంటూ ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా చేపట్టడం విడ్డూరంగా ఉందని బీసీ మేధావులు, కుల సంఘాల నేతలు మండిపడుతున్నారు. ‘బిల్లులు చేశాం. బాధ్యత తీరింది. కేంద్రం ఆమోదిస్తే అమలు చేస్తాం’ అన్నట్టుగా కాంగ్రెస్ వ్యవహరిస్తున్నదని విమర్శిస్తున్నారు. స్థానిక సంస్థలతోపాటు విద్యా, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆమోదించా ల్సి ఉన్నది. అవి చట్టంగా మారాక ప్రభుత్వం అమలులోకి తీసుకురావాల్సి ఉంటుంది.న్యాయపరమైన సవాళ్లు ఎదురైతే కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరి ఆమోదముద్ర వేయించుకోవాలి. కానీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభు త్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నది. పెంచిన బీసీ రిజర్వేషన్లను అమల్లోకి తీసుకురాకుండానే వాటిని ఆమోదించాలంటూ ఢిల్లీలో ధర్నా నిర్వహించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ అనుకూల బీసీ సంఘాలను ముందుంచి కేంద్రంపై నెపం నెట్టడం ద్వారా తప్పించుకునేందుకు రేవంత్‌రెడ్డి సర్కారు ఎత్తులు వేస్తున్నదని వారు మండిపడుతున్నారు.

**ఢిల్లీలో కాంగ్రెస్ ధర్నా అట్టర్‌ఫ్లాప్**
బీసీ రిజర్వేషన్ల పెంపునకు బీఆర్ఎస్, బీజేపీ తదితర పార్టీలన్నీ మద్దతు పలకడంతోపాటు అవసరమైతే ఢిల్లీకి కూడా వస్తామని ప్రకటించాయి. ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్తామని ప్రభుత్వ పెద్దలు కూడా అసెంబ్లీ వేదికగా ప్రగల్భాలు పలికారు. కానీ, ఆ బిల్లులు చట్టంగా మారకముందే కాంగ్రెస్ బుధవారం ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించింది. ఆ ధర్నా అట్టర్‌ఫ్లాప్ అయింది. ఆ ధర్నాకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేవలం కొద్దిమంది బీసీ సంఘం నేతలనే ఆహ్వానించారు. దీంతో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, కొందరు మంత్రులు, మిత్రపక్షమైన సీపీఐ నుంచి నారాయణ తప్ప ఎవరూ హాజరు కాలేదు. బీసీ సంఘాలు, కుల సంఘాలు, బీసీ మేధావులు కూడా పాల్గొనలేదు. ఢిల్లీలోనే ఉన్న రాహుల్ గాంధీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే కూడా ఆ ధర్నావైపు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం.

**కాంగ్రెస్ తీరుతో బీసీలకు అన్యాయం**

**వకుళాభరణం కృష్ణమోహన్‌రావు**
బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లుల అమలుకు రాష్ట్ర ప్రభు త్వం గవర్నర్‌తో ఆమోదింపజేసుకోకుండానే ధర్నాల పేరిట రాజకీయం చేస్తన్నదని, తద్వారా బీసీలకు తీరని అన్యాయం చేస్తున్నదని రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ధ్వజమెత్తారు. కులగణన, రిజర్వేషన్ల పెంపునకు బీసీలు సాగిస్తున్నది ధర్మపోరాటమేనని బుధవారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు.



# రేణుకకు కడవెండి కన్నీటి వీడ్కోలు


**నివాళులర్పించిన ఎర్రబెల్లి, పల్లా**

**దేవరుప్పుల, తెలంగాణ ముచ్చట్లు :**
జనగామ జిల్లా దేవ రుప్పుల మండలం కడవెండికి చెందిన మావోయిస్ట్ నాయకురాలు గుమ్మడవెల్లి రేణు క అంత్యక్రియలు బుధవారం గ్రామంలో జరగ్గా, వేలాది మంది జనం హాజరై కన్నీటి వీడ్కోలు పలికారు. ఆమె మృతదేహం మంగళవారం అర్ధరాత్రి గ్రామానికి చేరింది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించి, ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాగా రేణుక ఎన్‌కౌంటర్‌లో చనిపోయారని పోలీసులు ప్రకటించడం బూటకమని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపింది.



# ఎల్ఆర్ఎస్‌పై మాట తప్పిన కాంగ్రెస్ సర్కార్..

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
ఉచితంగా ఎల్ఆర్ఎస్ అని హామీ ఇచ్చి జనం జేబులు ఖాళీ చేస్తున్న కాంగ్రెస్ సర్కారు మాట తప్పినందుకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. తమ హయాంలో సంక్షేమం రూపంలో వేల కోట్లు గడపగడపకు చేరితే.. కాంగ్రెస్ పాలనలో ఆర్థికంగా చితికిపోయిన ప్రజల నుంచి వేల కోట్లు వసూలు చేయడం పేద, మధ్యతరగతి ప్రజలకు వెన్నుపోటు పొడవడమేనని విమర్శించారు. ఢిల్లీ పార్టీల మ్యానిఫెస్టోలు చిత్తుకాగితంతో సమానమని, అడ్డదారిలో అధికారంలోకి రావడానికి అందులో చెప్పేవన్నీ మాయమాటలేనని ముఖ్యమంత్రి మరోసారి నిరూపించారని ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు.‘ఢిల్లీ పార్టీల మ్యానిఫెస్టోలు చిత్తుకాగితంతో సమానమని, అడ్డదారిలో అధికారంలోకి రావడానికి అందులో చెప్పేవన్నీ మాయమాటలేనని ముఖ్యమంత్రి మరోసారి నిరూపించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఫ్రీ ఎల్ఆర్ఎస్ అని మభ్యపెట్టి, గద్దెనెక్కగానే నాలుగున్నర లక్షల మంది నుంచి ఏకంగా రూ.1400 కోట్లను ముఖ్యమంత్రి ముక్కుపిండి వసూలుచేశారు. మరో రూ.15,000 కోట్ల ప్రజాధనాన్ని లూటీచేసి ఖజానా నింపుకునేందుకు గడుపు పెంపు పేరిట మరో ఘరానా దోపిడీకి తెరలేపారు. నాడు ఉచిత ఎల్ఆర్ఎస్ అని హామీ ఇచ్చి జనం జేబులు ఖాళీ చేస్తున్న కాంగ్రెస్ సర్కారు మాట తప్పినందుకు రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. బీఆర్ఎస్ హయాంలో సంక్షేమం రూపంలో వేల కోట్లు గడప గడపకు చేరితే, కాంగ్రెస్ హయాంలో రివర్స్ గేర్‌లో ఇప్పటికే ఆర్థికంగా చితికిపోయిన ప్రజల నుంచి వేల కోట్లు వసూలు చేయడం పేద, మధ్యతరగతి ప్రజలకు వెన్నుపోటు పొడవడమే.’ అని కేటీఆర్ ట్వీట్ చేశారు.



# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంత్రి పొంగులేటి దంపతులు

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
శ్రీశైల మహాక్షేత్రంలోని భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామిని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు బుధవారం ఉదయం దర్శించుకున్నారు. మంత్రి దంపతులకు ఆలయ రాజగోపురం వద్ద అర్చకులు, ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. అనంతరం స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీర్వచన మండపంలో మంత్రి దంపతులకు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు, స్వామివార్ల ఫోటోను అందజేశారు.



## శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు

# అర్పించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఘన నివాళులు అర్పించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆశయ సాధనకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా బీసి అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, గౌడ సంఘం నాయకులు మిత్రు గౌడ్, అంజయ్య, ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులు, కలెక్టరెట్ పరిపాలన అధికారి ఎన్. అరుణ, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను

# ప్లాస్టిక్ రహితం చేయాలి






**–జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**- క్రమపద్దతిలో ప్రభుత్వ కార్యాలయాలను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలి**
**- చలివేంద్రాల సమర్థ నిర్వహణకు చర్యలు**
**- ప్లాస్టిక్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఏప్రిల్ నెలాఖరు నాటికి మండల కార్యాలయాలను ప్లాస్టిక్ రహితం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్లాస్టిక్ నియం త్రణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండలాల్లో తహసిల్దార్, ఎంపిడి ఓ కార్యాలయాలు ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఏప్రిల్ తర్వాత మండల స్థాయి కార్యాలయాల్లో ఎక్కడా ప్లాస్టిక్ వాడ వద్దని కలెక్టర్ తెలిపారు. మండలంలో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరా నాణ్యత తనిఖీ చేయాలని అన్నారు. గ్రామాలలో, మున్సిపా లిటీలలో బస్ స్టాప్, ఆటో స్టాండ్‌ల వద్ద తప్పనిసరిగా చలివేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలతో ఇంటరాక్ట్ అయ్యే సమయంలో అధికారులు ఓపికతో ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఇం చార్జ్ ఇడి నవీన్ బాబు, బిసి సంక్షేమ అధికారి జ్యోతి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మీ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడా పోటీలను

# ప్రారంభించిన ఎమ్మెల్యే

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**


పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రికెట్ క్రీడా పోటీలు జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వారదులవుతాయని ప్రతి ఒక్కరు గెలుపోవుటములను స్ఫూర్తిదాయకంగా తీసుకొని ముందుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, గ్రామస్తులు సుదర్శన్ రెడ్డి, క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆటిజంను ఆషామాషీగా తీసుకోవద్దు...

- సీనియర్ వైద్యుల సూచన..
- భారత్ లోనూ నానాటికీ పిల్లల్లో పెరుగుతున్న ఆటిజం...
- ఐఏపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా.కూరపాటి
- సకాలంలో గుర్తిస్తేనే ఆటిజం నుండి బాల్యాన్ని కాపాడుకోవచ్చు... సైకియాట్రిక్ వైద్యులు
- ఆటిజం అవగాహన సదస్సుకు ఖమ్మంలో విశేష స్పందన..




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



ఒకప్పుడు పాశ్చాత్య దేశాల పిల్లలకే పరిమితమైన ఆటిజం నేడు భారతదేశం లోనూ తన ఆనవాళ్లు చూపిస్తోందనీ, రాను రాను భారతదేశంలోని చిన్నారులు సైతం ఆటిజం బారిన పడుతున్నారని ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ వైద్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం (ఏప్రిల్02) సందర్భంగా ఖమ్మం ఐఎంఏ హాల్లో బుధవారం సాయంత్రం ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ కె జగదీష్ బాబు తో పాటు పలువురు సీనియర్ వైద్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలలో భారత్ తో సహా ఆటిజం అనే అరుదైన లక్షణం చిన్నారులను వెంటాడుతుందన్నారు. ముఖ్యంగా చిన్నారుల తల్లిదండ్రులు వారిని ఒంటరిగా వదిలి వేయడం, పిల్లలతో పేరెంట్స్ సక్రమంగా స్నేహ సంబంధాలు కొనసాగించకపోవడం, నిత్యం పని ఒత్తిడితో పిల్లలను సరిగా పట్టించుకోకపోవడం, ఫలితంగా చిన్నారులు ఆటిజం ప్రారంభం అవుతుందన్నారు. ఎవరితోనూ కలవకపోవడం, సమాజానికి, వ్యక్తులకు, దూరంగా ఉండడం, చిరాకుగా ఉంటూ.. ఎవరిమాటా వినకపోవడం, వారికి నచ్చినట్టుగా ప్రవర్తించడం, తల్లిదండ్రుల మాట వినకపోవడం, సూటిగా చూస్తూ మాట్లాడలేకపోవడం, తదితర లక్షణాలు అన్ని ఆటిజం పరిధిలోకి వస్తాయి అన్నారు. తల్లిదండ్రులు జాగ్రత్త వహించి తమ చిన్నారుల పట్ల తగు సూచనలు పాటించకపోతే చిన్నారులు ఆటిజం బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరించారు.

**ఆటిజం అవగాహన సదస్సుకు విశేష స్పందన...**

బుధవారం సాయంత్రం ఖమ్మం ఐఎంఏ హాలులో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఆటిజం అవగాహన కారక్రమానికి విశేష స్పందన లభించింది. పలువురు సీనియర్ వైద్యులతో పాటు ఆర్టిజం పిల్లల తల్లిదండ్రులు నగరానికి చెందిన లయన్స్ క్లబ్ బాధ్యులు, ఖమ్మం నగర ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ... పిల్లలను ఆటిజం బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రధానంగా తల్లిదండ్రుల పైనే ఉందన్నారు. తల్లిదండ్రులు జాగ్రత్త వహిస్తే బాల్యం ఆటిజం బారిన పడే అవకాశం లేదన్నారు. అందుకుగాను తల్లిదండ్రులలో ఆటిజం పట్ల స్పష్టమైన అవగాహన ఉండాలని డాక్టర్ ప్రదీప్ కుమార్ సూచించారు. తల్లిదండ్రులలో అవగాహన లేకపోతే, పిల్లలను ఒంటరిగా వదిలేస్తే, మరింత మంది ఆటిజం బారిన పడే ప్రమాదం ఉందని డాక్టర్ ప్రదీప్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం ఆటిజం బారిన పడిన చిన్నారులకు సంబంధించి వీడియోను ప్రదర్శించి పిల్లల తల్లిదండ్రులు అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ సభ్యులు, ఖమ్మం నగరానికి చెం దిన డాక్టర్ స్వప్న, సీనియర్ వైద్యులు డాక్టర్ వై ప్రసాద్ డాక్టర్ వీరేందర్ చిట్టె, డాక్టర్ సతీష్ బాబు, డాక్టర్ శివకృష్ణ డాక్టర్ వంశీధర్, డాక్టర్ కుసుమరాజు రవికుమార్, డాక్టర్ ప్రణహిత్ రెడ్డి, డాక్టర్ బ్రహ్మ కుమార్, డాక్టర్ వంశీ మమత మెడికల్ పీజీ సైకియాట్రిక్ స్టూడెంట్స్, లయన్స్ క్లబ్ బాధ్యులు పూర్ణచంద్రరావు, విశ్వేశ్వరరావు, ఖమ్మం బటర్ ఫ్లై స్పెషల్ వింగ్స్ థెరపి సెంటర్ బాధ్యులు ఆకుల లక్ష్మి, విజయ, అంకుర హాస్పిటల్స్ కు చెందిన పీడియాట్రిక్ వైద్య నిపుణులు డాక్టర్ రోహిత్ కిరణ్ , మమతా మెడికల్ కాలేజ్ పీజీ విద్యార్థులు డాక్టర్ ఆదిత్య, డాక్టర్ ప్రీతి, డాక్టర్ మౌనిక, డాక్టర్ వేణు, డాక్టర్ విజయ్ కాంత్, డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ నిహారిక, డాక్టర్ హారిక, డాక్టర్ ఆయిషి, డాక్టర్ శ్రీకర్, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ సన, డాక్టర్ ప్రణతి, డాక్టర్ రియా, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం నగరానికి చెందిన సీనియర్ వైద్యులను డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# హెచ్‌సీయూ విద్యార్థులపై పోలీసుల దౌర్జన్యం ఖండిస్తున్నాం

**- ఖమ్మం టీడీపీ నేతలు**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో టిడిపి నేతలు మాటాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అమ్ముటకు ప్రయత్నించడం దుర్మార్గమని ఇది విద్యావ్యవస్థ మీద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్థం అవుతుందని ప్రభుత్వం యూనివర్సిటీ భూమిని స్వాదీనం చేసుకోవడాన్నీ తెలుగుదేశం పార్టీ తరపున ఖండిస్తున్నామని. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ విధముగా భూములు అమ్మినదో, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో ప్రయత్నిస్తుందని, ఒకపక్క హైదరాబాద్ ప్రజలకు సరైన గాలి వెలుతురు లేక ఇబ్బంది పడుతుంటే, విశాలమైన యూనివర్సిటీ భూమిని విద్యార్థులను భవిష్యత్ తరానికి ఉపయోగ పడే మేదావులుగా మలచడానికి కావలసిన వనరుని ఎందుకు ఈ ప్రభుత్వం కాలరాస్తోందని, అది యూనివర్సిటీ భూమి కాదు, ప్రభుత్వ భూమి అనడం ఏమిటని యూనివర్సిటీలో చదివే పిల్లలు ప్రభుత్వంలో భాగం కాదా అని ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రభుత్వం చేసే దురాగతాన్ని విరమించుకోవాలని, అక్కడ ప్రభుత్వం చేసే దురాగతానికి ఎదురు నిలబడిన విద్యార్థుల మీద ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టడాన్ని తెలుగు దేశం పార్టీ తరపున ఖండిస్తున్నామన్నారు, ఈ యూనివర్సిటీ భూమిని అక్రమించడానికి వెళుతున్న ప్రభు త్వ అధికారుల మీద వన్య ప్రాణుల సంరక్షణ చట్టం కింద కేసులు పెట్టాలని మేము డిమాండ్ చేస్తున్నామన్నారూ, ఈ



సమావేశంలో తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా అడహాక్ కమిటి సభ్యులు కేతినేని హరీష్, పాలేరు నియోజక వర్గ ఇన్చార్జి కొండ బాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, చుండూరు రాజ రాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్, కోనేటి సురేష్, తాళ్లూరి నారాయణ, చావా నరేందర్, చల్లగుండ్ల రమేష్, చల్లగుండ్ల, జ్యోతిబసు, మల్లెంపాటి లహరిన్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ నిర్ణయం చారిత్రాత్మకం



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఎప్పుడైనా పేదల పక్ష్యాన నిలిచే పార్టీ కాంగ్రెస్ మాత్రయే అని, రేషన్ షాపులు ద్వారా పేదలకు సన్నబియ్యం అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మండలములోని ప్రొద్దుటూరు, చింతకాని గ్రామములలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం అని ప్రజలు సంతోషముగా ఉన్నారని చింతకాని మండల తహసీల్దార్, అన్నారు మండలంలోని చింతకాని గ్రామం మరియు ప్రొద్దుటూరు, వందనం, రేషన్ షాపుల వద్ద సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించన చింతకాని మండల తహసీల్దార్ కూరపాటి అనంతరాజు, ఈ కార్యక్రమములో మండల పార్టి అద్యక్షులు అంబటి వెంకటేశ్వర రావు చింతకాని మండ ల సహకార సంఘం చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి కాంగ్రెస్ నాయకులు చింతకాని సహకార సంఘం డైరెక్టర్ కిలారు మనోహర్ బాబు పార్టీ అదికార ప్రతినిది కూరపాటి కిషోర్ ఆధ్వర్యంలో పలువురు చిత్రపటాలకు పాలాభి షేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ నాణ్యతలోపం కారణంగా రేషన్ బియ్యాన్ని ప్రతిఒక్కరు వినియోగించుకోలేకపోతున్నారన్న విష యాన్ని గ్రహించి సన్నబియ్యం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం ప్రతి నిరుపేదకు ఆనందదాయకం అని అన్నారు. అదేవిధంగా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు పేదవాడి కడుపు నింపే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా చింతకాని తహసిలాదార్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్ ఖమ్మం, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు, సట్టు వెంకటేశ్వర్లు, పార్టీ మండల మహిళా అద్యక్షురాలు తోటకూరి ప్రగతి,మండల యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ (ఆర్కే) మండల కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, జిల్లా కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు, లబ్దిదారులు తదితరలు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంబన కలిగి ఉంటే వ్యాపారాభివృద్ధి సాధిస్తారు

**-వేసవి కాలానుగుణంగా పరిస్థితులను బట్టి వ్యాపారాలను విస్తరించుకోవాలి.**
**- అప్పటి నుండి ఇప్పటి వరకు నాణ్యత, టీ రుచిలో ఏలాంటి లోటులేదు**
**చెల్లెమ్మ అంటూ కితాబుచ్చిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ప్రజలలో నమ్మకం కలిగిస్తూ నాణ్యతను పెంచుతూ వ్యాపారాలను విస్తరించుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా సమీకృత కార్యాలయం బస్ స్టాప్ సెంటర్ లోని ఇందిరా మహిళా శక్తి స్త్రీ టీ స్టాల్ ను బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. స్త్రీ టీ స్టాల్ నిర్వహకురాలని కలెక్టర్ పలకరించారు. రోజు కలెక్టరేట్ కు వస్తూ, పోతూ చూస్తున్నాను జనం ఉంటూన్నారు. వ్యాపారం మంచిగా నడుస్తుందా, వేసవి కాలం దృష్ట్యా వ్యాపార అభివృద్ధిలో భాగంగా బటర్ మిల్క్, లెమన్ వాటర్, మిల్క్ షేక్, ఫాలుదా, పండ్ల రసాలు వంటివి విక్రయించేందుకు గల అవకాశాలు పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. పాల ఉత్పత్తులతో నాణ్యమైన లస్సీ తయారు చేసి అమ్మితే అధిక లాభాలు వస్తాయని, ఆ దిశగా ఆలోచనలు చేయాలని కలెక్టర్ సలహా ఇచ్చారు. నూతనంగా వివిధ రకాల చల్లని ఐస్ క్రీమ్‌లు, కూల్ డ్రింక్స్ ఏర్పాటు చేశారు సంతోషం అని, ప్రజలకు నాణ్యమైన పదార్థాలు విక్రయిస్తూ మంచి లాభాలు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్లాస్టిక్ వస్తువులను నిర్మూలిస్తూ ప్రస్తుత ఉన్న కాలాన్ని అనుగుణంగా ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యతను కొనసాగిస్తూ, నమ్మకాన్ని పెంచుకోవాలని సూచించారు. ఉపాధి పొందడమే కాక ఆర్థిక బలంతో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. టీ స్టాల్ నిర్వహకురాలి కోరిక మేరకు కలెక్టర్ టీ సేవించారు. అప్పటి నుండి ఇప్పటి వరకు చాయ్‌ని ఆదే నాణ్యతను, రుచి కొనసాగిస్తున్నందుకు ప్రశంసితూ అద్భుతమైన రుచితో టీ బాగుంది చెల్లెమ్మ అంటూ కలెక్టర్ కితాబు ఇచ్చారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్ ను మరిన్ని ఖమ్మంలో నెలకొల్పి మహిళలను ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్



ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి యూనిట్లను నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను అంచనా వేస్తున్నా మని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్యాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి, శిక్షణ ఇప్పించాకే వారికి అర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు.




## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు

**పాలకుర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పాపన్న గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలుగు ప్రజలు గర్వించదగ్గ మహానుభావులలో ఒకరని, ఆయన జీవితంలోని గొప్ప త్యాగాలు, పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని తెలిపారు. ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడిగా ఆయన చరిత్రలో నిలిచారని గుర్తు చేశారు. పాపన్న జీవితం మనకు ధైర్యం, నిబద్ధత, న్యాయ పోరాటం వంటి విలువలను నేర్పుతుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను గుర్తించి, ఆయన పేరు చరిత్రలో నిలిచిపోయేలా ఎన్నో కార్యక్రమాలు చేపడుతోందని వివరించారు. యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ తీసుకొని, సమాజానికి ఉపయోగపడే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పాపన్న గౌడ్ అభిమానులు, యువత, గ్రామస్తులు పాల్గొని, మహానుభావుని సేవలను స్మరించుకున్నారు.






## డాక్టరేట్ అందుకున్న పత్తిపాటి లక్ష్మికాంతమ్మ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

బుధవారం ఉదయం 11గంటల నుండి మధ్యాన్నం 3.గంటల వరకు విశాఖ పట్టణం లో పౌర గ్రంధాలయం సమావేశమందిరంలో డేస్ప్రింగ్ తీయోలాజికల్ యూనియర్సిటీ. టెక్షస్. యూ. యూఎస్ఎ వారినుండి గౌరవ డాక్టరేట్ ప్రధాన కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమాన్ని గాడ్ సనచ హెూలీస్పిరిట్ తీయో లాజికల్ అకాడమీ చైర్మన్. రేవ. డాక్టర్. వరప్రసాద్ చేతుల మీదుగా చింతకాని మండలం అనంతసాగర్ గ్రామం ఖమ్మం జిల్లాకి చెందిన టిఎస్. రాష్ట్ర నివాసి సామజికసేవకు రాలు. పత్తిపాటి లక్ష్మి కాంతమ్మకి ఈ అరుదైన డాక్టరేట్ పురస్కారం దక్కినది ఈ కార్యక్రమంలో మాస్ స్వచ్ఛంద సంస్థ చైర్ పర్సన్. లక్ష్మికాంతమ్మ మాట్లాడుతూ. ఈ అవార్డు మరింత భాద్యత పెంచినది. ప్రజలకోసం పనిచేయడములో ఉండే ఆనందం ఎక్కడ ఉండదని ఆమె హర్షం ప్రకటించినారు ఈ. కార్యక్రమం కి డాక్టర్. పీటర్ పాల్. డాక్టర్. మరియ కుమార్ జర్జి బంగారి టీఎస్. ఎపి. కన్వీనర్ డాక్టర్. పి. ఏ. భాస్కర్, డాక్టర్ లక్ష్మి రాజమండ్రి, తదితరులు ఈ కార్యక్రమంకి హాజరైనారు.

## ఉగాది పురస్కరం అందుకున్న పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**




ఖమ్మం జిల్లా చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన మాస్ స్వచ్ఛంద సంస్థ చైర్ పర్సన్ పత్తిపాటి లక్ష్మీకాం తమ్మకు ఉగాది పురస్కారాన్ని దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖ పట్నం కళా పరిషద్ స ముక్త ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన దాసరి నారాయణ కళా పరిషద్ వ్యవస్థపాక అధ్యక్షులు పి. ఏ. భాస్కర్ రావు ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా పతి_పాటి లక్ష్మీ కాంతమ్మ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యం లో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చెఫట్టడంతో తమను గుర్తించి తమకు ఈ పురస్కారం అందజేసినట్లు తెలిపారు. తమతో పాటు మరో 36మందికి ఉగాది పురస్కరాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పైదకృష్ణప్రసాద్, కంచర్ల అచ్చుతారావు, సినీ దర్శకులు దగ్గువలస దివాకర్, సినీ నటుడు ప్రసన్న కుమారు, పాల్గొన్నారు.

## హైదరాబాద్ జవహర్ నగర్ డంపింగ్ యార్డును పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్

**- ఆధునిక టెక్నాలజీ తో చెత్త నుండి వేరు చేస్తున్న వివిధ పద్ధతుల పరిశీలన**
**- జీడబ్ల్యూఎంసీ పరిధిలోనూ ఇదే తరహా విధానం అమలుకు యోచన**
**- త్వరలో రాంపూర్ డంపింగ్ యార్డును పరిశీలించనున్న రాంకీ సంస్థ ప్రతినిధులు**

**హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు:**






హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు. జీహెచ్ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్స్ఫర్ తయారీ స్టేషన్లను వారు పరిశీలించారు. హైదరాబాద్‌లోని వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తు న్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో ఇరువురు కలెక్టర్లు, కమిషనర్ అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై స్టడీ టూర్‌లో భాగంగా డంపింగ్ యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్లు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి వేరు చేయడానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, వ్యర్థ పదార్థాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తి, నిర్వహణ గురించి కలెక్టర్లు, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ లకు ఘన వ్యర్దాల నిర్వహణ చేపడుతున్న రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌కు ప్రతిరోజు వస్తున్న 1000 మెట్రిక్ టన్నుల చెత్త, సెగ్రిగేషన్, ఆ తదుపరి ప్రక్రియ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాంకీ సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి డంపింగ్ యార్డ్‌కు వస్తున్న చెత్త, ఇతర వ్యర్థాలను ఏ విధంగా చేస్తే బాగుంటుందని సంస్థ ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లగా శాశ్వత పరిష్కారానికి ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు వరంగల్‌కు ఒక కమిటీని శుక్రవారం నాడు పంపించనున్నట్లు రాంకీ సంస్థ ప్రతినిధులు కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయమని కలెక్టర్లు కొనియాడారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో చెత్త నుంచి కరెంట్, గ్యాస్‌ను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించామని, ఇదే తరహాలో గ్రేటర్ వరంగల్‌లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. డంపింగ్‌యార్డ్‌లో కొత్త టెక్నాలజీతో చేస్తున్న అధ్యయనాలు బాగున్నాయని వారు ఈ సందర్భంగా కితాబిచ్చారు.. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంపూర్ డంపింగ్ యార్డు ను జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద సాలీడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిధులు శుక్రవారం సందర్శించనున్నారు. రాంపూర్ డంపింగ్ యార్డ్ వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తే ఇబ్బందులు ఉండవనే అవకాశాలను పరిశీలిస్తారు.

## బహుజన సమాజాన్ని స్థాపించిన తొలి పోరాటయోధుడు సర్వాయి పాపన్న గౌడ్

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**



17వ శతాబ్దంలోనే దక్కన్ గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి సందర్భంగా ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ఒక సాధారణ కులంలో జన్మించి ఆనాటి సామాజిక వ్యవస్థలోనున్న ఆధిపత్య కులాల అధికారాన్ని, బానిసత్వాన్ని ధిక్కరించి దళిత బహుజనులను రాజ్యాధికారం వైపు నడిపిన తొలి బహుజన రాజు పాపన్న గౌడ్ అని ఆయన పేర్కొన్నారు.మొఘల్ వైశ్రాయుల నిరంకుశ ఆధిపత్యాన్ని, బ్రాహ్మణవాద భావజాలానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజలను కాపాడే బాధ్యతలను పోషించిన వీర యోధుడు సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మురలీధర్ రెడ్డి, యువ నాయకులు సాయిచరణ్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి, మండల యూత్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, వెంకట్రావు, ఆగారం ప్రకాష్, క్యామరాజు, ఎల్లగౌడు, రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ నిర్ణయం చారిత్రాత్మకం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



నిరుపేదలకు సన్న బియ్యం అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ జమ్ముల కృష్ణారెడ్డి,వేపూరి రవీంద్ర బాబు, మాజీ ఎంపీటీసీ పదిమల వెంకటనర్సయ్య, పగ డాల రాజు,వేపూరి సత్యం,జమ్ముల అశోక్ రెడ్డి,పంది మురళి, ఎస్ కే చిన్నజాన్, చాట్ల బాబు, పదిలోజు రామకృష్ణ, జమ్ముల దామోదర్ రెడ్డి, మద్దిన్ని లక్ష్మయ్య, గ్రామ ప్రజలు, రేషన్ డీలర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకంగా నిలిచిపోతుంది




**రేషన్ షాపులో సన్న బియ్యంను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొమ్మినేపల్లి 1 రేషన్ షాప్ లో బుధవారం నాడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు పథకాలను విజయవంతంగా నిర్వహిస్తూ, మేనిఫెస్టోలో లేని రాజీవ్ యువ వికాస పథకం, సన్న బియ్యం పంపిణీ పథకాలను ప్రారంభించటం జరిగిందని, అంతేకాకుండా కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3.86 కోట్ల మందికి సన్న బియ్యం మంజూరు చేయడం దేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని అన్నారు. ఈ సన్న బియ్యం పథకము వలన బ్లాక్ మార్కెట్లో సైతం బియ్యం రేటు తగ్గిపోయిందని, ప్రభుత్వం ఇచ్చే ఈ సన్న బియ్యం లో పోషక విలువలు పుష్కలంగా ఉన్నాయని, దీనివలన రక్తహీనత సమస్య, క్యాల్షియం లోపంతో ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుందని, చిన్నపిల్లలకు కూడా పౌష్టికాహారం లాగా ఉపయోగపడుతుందని, ఉచితంగా ఇచ్చే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు కస్తూరిబాయి, మాజీ ఉపసర్పంచ్ ధరావతు లాలు, రేషన్ షాప్ డీలర్ల జిల్లా కార్యదర్శి బానోతు నరసింహ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ మేకపోతుల మహేష్, మత్స్యశాఖ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఎస్ కే రబ్బానీ పాషా శీలం పుల్లయ్య జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బండి ఉపేందర్ వల్లం కొండ రాములు, చిర్రా అచ్చయ్య భానోత్ రామచంద్రు, పిట్టల ఉపేందర్, బొమ్మగాని నాగేంద్రబాబు, గుండ్ల వెంకన్న మంద రవి పాల్గొన్నారు.

## మరణించిన కానిస్టేబుల్‌కు పోలీసుల నివాళులు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ బండి క్రిష్ణా మరణ వార్త తెలుసుకున్న ఎస్సై సంతోష్, తోటి పోలీసు సిబ్బంది, పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతిని స్వగ్రామైన వైరా మండలం రెబ్బవరంలో అంత్యక్రియలు నిర్వహించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# విప్లవ వీరుడా... అందుకో నివాళి

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించిన తొలి తెలుగు తేజం. గోల్కొండ కోటపై మొగలాయిల పెత్తనాన్ని ధిక్కరించిన ధీశాలి. ఔరంగజేబుకే ముచ్చమటలు పట్టించిన పోరాట యోధుడు. పేదల పాలిట ఆపద్బాంధవుడు... సమసమాజ స్థాపన సాధనకు ప్రాణాలను పణంగా పెట్టిన వీరుడు. రాజ రికంలో వికసించిన సామ్యవాద గొంతుక సర్దార్ సర్వాయి పాపన్న. నేడు ఆయన 315వ . ఆత్మ బలిదాన్ దివస్ (వర్ధంతి) ఈ సందర్భంగా ఆ మహావీరుడి యాదిలో..! గోల్కొండ ఖిల్లాపై విజయ పతాకాన్ని ఎగురేయడమే లక్ష్యంగా తుదివరకు పోరాడిన వీరుడు సర్వాయి పాపన్న గౌడ్. జన హృదయంలో అతనొక సర్దార్. చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహెబ్...వీరంతా ఆయన ప్రధాన అనుచరులు. పన్నెండు మందితో మొదలైన ఆ పోరాటం, పన్నెండు వేల మంది సైన్యంగా అవతరి ంచింది. అదంతా పాపన్న నాయకత్వంలో రూపొందిన సైన్యమే. "అమ్మా! తాటిచెట్టు ఎక్కను. లొట్టి పట్టను. గోల్కొండ పాలనా పగ్గాలు పట్టడమే నా జీవిత ఆశయం" అని తన తల్లి సర్వమ్మకు పాపన్న మాటిచ్చినట్లు చారిత్రక అధ్యయనకారుల రచనల ద్వారా వెల్లడవుతుంది. "గోల్కొం డ కోటను ఏడు గడియలు పాలించాడు. కుతుబ్‌షాహీ రాజ్యాన్ని ఓడించిన ఔరంగజేబు 1687లో గోల్కొండ రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నాడు. అదే సమయ ంలో ప్రాంతాల వారీగా జాగిర్దారు, సుబేదారుల పదవుల్లో తన మనుషులను నియమించి, వాళ్లకు పరిపాలనా బాధ్యతలు అప్పగించాడు మొగల్ చక్రవర్తి. జాగిర్దార్లు, పాలనాధికారుల దౌర్జన్యాలకు అడ్డూ అదుపూ లేకుండా సాగాయి. పేద, సామాన్య ప్రజల నుంచి విపరీతంగా పన్ను వసూలు చేయడం పెచ్చుమీరింది. అధికారంలో ఉన్నవాళ్ల ఆగడాలు పెరిగాయి. పేదల కష్టాలు, కడగండ్లను చూసి చలించిన సర్వాయి పాపన్న పెత్తందారీలపై ధిక్కార బావుటా ఎగుర వేశాడు. సైన్యాన్ని కూడగట్టి గెరిల్లా పోరాటం ద్వారా తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడు. భువనగిరి కోటను వశం చేసుకొని సుమారు రెండు దశాబ్దాల పాటు ఏలాడు. లొట్టిపట్టే చేతితో ఆయుధం ధరించి రాచరికంలో సామ్యవాద సమాజాన్ని నెలకొల్పేం దుకు ప్రయత్నించాడు. పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలీకుడు కూడా. రాజవంశీకులే రాజ్యాధి .కారం చేపడతారనే నానుడిని చెరిపేసి, చరిత్రలో మహావీరుడిగా చిరస్మరణీయు డిగా మిగిలాడు. మొగలాయిలకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న 1709లో కన్నుమూశారు. ఆయన మరణంపై పలు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. శత్రువుల చేతిలో కన్నుమూయడాన్ని అవమానంగా భావించిన పాపన్న తన బాకుతో తానే శిరచ్ఛేదనం చేసుకున్నాడని ప్రచారంలో ఉంది. దక్కన్ రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి గోల్కొ ండ ఖిల్లాపై స్వతంత్ర్య బావుటా ఎగరేసిన సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకం. సమకాలీన రాజకీయాలకూ ఆయ న ధిక్కార బాట ఆదర్శనీయం. ఈ కార్యక్రమం లో ఎడ్ల శ్రీకాంత్ గౌడ్, కనం ప్రేమ్ కుమార్ గౌడ్,ు పాల్గొన్నారు.

## అభివృద్ధి మార్గంలో అడ్డంకులు..!

మొదటిపేజీ తరువాయి

కవిత ఈ భూమిని యూనివర్సిటీకి అప్పగించాలని సూచించగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ విమర్శలను తిరస్కరించింది.'ఈ భూమి రాష్ట్రానికి చెందినది. దీన్ని అభివృద్ధి చేయడం ద్వారా వేలాది ఉద్యోగాలు లభిస్తాయి. విద్యార్థులను రాజకీయ ప్రయోజనాల కోసం మభ్యపెట్టడం సరికాదు" అని పరిశ్రమల శాఖ మంత్రి పేర్కొన్నారు.గతంలో ఈ భూమిని బిల్లీ రావుకు కేటాయించారన్న వాదనలను కూడా ప్రభుత్వం ఖండించింది. "అలాంటి కేటాయింపులకు ఎలాంటి ఆధారాలు లేవు. ఇది ప్రజలను తప్పుదారి పట్టించే కుట్ర" అని అధికార వర్గాలు స్పష్టం చేశాయి.

**అభివృద్ధి లక్ష్యం రాష్ట్ర భవిష్యత్తుకు బాట**

ప్రభుత్వం ఈ భూమిని ఆర్థికాభివృద్ధికి ఉపయోగించాలని భావిస్తోంది.

1. ఉద్యోగ అవకాశాలు – వేలాది యువతకు ఉపాధి అవకాశాలు.
2. పరిశ్రమల ప్రోత్సాహం – హైదరాబాద్‌ను అంతర్జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దే అవకాశం.
3. ఆర్థిక వృద్ధి – భూమి వినియోగం ద్వారా రాష్ట్ర ఆదాయం పెరుగుదల.
4. పారదర్శక వ్యవస్థ – రెవెన్యూ రికార్డుల ఆధారంగా న్యాయపూర్వక నిర్ణయం

"ఈ భూమి అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్తుకు కూడా ఉపయోగపడుతుంది. పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి" అని పరిశ్రమల శాఖ వర్గాలు చెబుతున్నాయి.

**ప్రస్తుత పరిస్థితి .. అభివృద్ధి మార్గంలో కీలక అడుగు**

బుధవారం నాటికీ యూనివర్సిటీ సమీపంలో ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది.న్యాయస్థానం తాత్కాలికంగా పనులను నిలిపివేసినప్పటికీ, ప్రభుత్వం తమ చట్టపరమైన హక్కును కాపాడేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది."ఈ భూమి రాష్ట్ర ప్రజలదే. దీన్ని అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రానికి లాభం చేకూరుతుంది. న్యాయస్థానం తీర్పు ప్రభుత్వ వాదనకు మద్దతు ఇవ్వాలని ఆశిస్తున్నాం" అని పరిశ్రమల శాఖ మంత్రి వ్యాఖ్యానించారు.

**అభివృద్ధి వైపు తెలంగాణ ప్రభుత్వం**

ఈ వివాదం ఎటు దారితీస్తుందనేది న్యాయస్థానం తీర్పుపై ఆధారపడి ఉంది.అయితే, తెలంగాణ ప్రభుత్వం తన అభివృద్ధి లక్ష్యంలో స్పష్టంగా ఉంది "రాష్ట్ర ఆస్తిని రక్షించటం, హైదరాబాద్‌ను అంతర్జాతీయ పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దటం"."అభివృద్ధి మార్గంలో అడ్డంకులు ఎదురైనా, ప్రజల భవిష్యత్తు కోసం మేం ముందుకు సాగుతాం అని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# క్లైమాక్స్‌కు విస్తరణ ఎపిసోడ్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ ఎట్టకేలకు క్లైమాక్స్‌కు చేరుకుంది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గట్టి పట్టుదలతో కనిపిస్తున్నారు. అయితే క్యాబినెట్ విస్తరణ వేళ మంత్రుల పోర్టుఫోలియోల్లో కూడా మార్పులు తప్పవంటూ ఒక చర్చ పొలిటికల్ సర్కిళ్ల చక్కర్లుకొడుతోంది. కొందరు మంత్రులు సైతం తమ శాఖలను మార్చాలంటూ రిక్వెస్ట్ చేస్తున్నారట. మరోవైపు మంత్రుల పనితీరు ఆధారంగా మార్పులు తథ్యమని బలమైన టాక్ గాంధీభవన్‌లో వినిపిస్తోంది. ఐతే ఎవరెవరి శాఖలు మారుతాయనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. సామాజిక సమీకరణలంటూ నేతలు ట్విస్ట్ ఇస్తే.. పోర్టుఫోలియోలో ఛేంజేస్ అంటూ హైకమాండ్ రివర్స్ షాక్ ఇస్తోంది. మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్ ఫోలియోలు కూడా మారుస్తామంటూ అధిష్టానం లీకులు ఇస్తోందనేది గాంధీభవన్ లో వినిపిస్తోన్న గాసిప్.చాలాకాలంగా పెండి ంగ్ పడుతూ వస్తున్న మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ ఎట్టకేలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేసింది. సామాజిక సమీకరణాల ఆధారంగా ఎవరెవరికి ఛాన్స్ ఇవ్వాలనే దానిపై కన్‌క్లూజన్‌కు వచ్చేసింది. ఏప్రిల్ 3న క్యాబినెట్ విస్తరణ ఉంటుందని ఇప్పటికే రాజ్‌భవన్‌కు ప్రభుత్వవర్గాలు సమాచారమిచ్చాయట. ఇదిలా ఉంటే మంత్రివర్గ విస్తరణతో పాటు పనితీరు ఆధారంగా మంత్రుల పోర్ట్‌ఫోలియోలు కూడా మారుస్తారనే ప్రచారం మొదలైంది.. ప్రస్తుతం ఉన్న శాఖలతో పాటు సీఎం దగ్గరున్న శాఖలను కేటాయించే విషయంపై కూడా అధిష్టానం దగ్గర చర్చ జరిగిందట.మంత్రివర్గ విస్తరణలో భాగంగా ఖాళీగా ఉన్న ఆరు బెర్తుల్లో నాలుగింటిని భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయి ంచింది. కొత్తగా నలుగురు మంత్రులు వచ్చి చేరాక .. శాఖల కేటాయింపు చేయాల్సి ఉంటుంది. అయితే పాత మంత్రులు కొందరు తమ శాఖలను మార్చాలని కోరుతుండగా.. మరోవైపు సీఎం సైతం పనితీరు ఆధారంగా శాఖల మార్పులు చేర్పులు చేయాలని చూస్తున్నారట. ఈ విషయాన్ని ఇప్పటికే పార్టీ అధిష్టానానికి చెప్పి గ్రీన్ సిగ్నల్ తీసుకున్నారట ముఖ్యమంత్రి. ఇదే విషయంపై సహచర మంత్రులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో భేటీ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఇండికేషన్ కూడా ఇచ్చారట.శాఖల విషయంలో కొందరు మంత్రులు కాస్త అసంతృప్తిగా ఉన్నారని గాంధీభవన్‌లో వినిపిస్తున్న టాక్. ముఖ్యంగా ఆర్థికశాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన శాఖను మార్చాలని కోరుతున్నారట. ఈ మధ్య కాలంలో ఫైనాన్స్ బిల్లులకు సంబంధించి పొలిటికల్ సర్కిళ్లలో రకరకాల చర్చలకు దారి తీస్తోంది. ఏకంగా అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. కమిషన్ల ప్రభుత్వమని.. బిల్లులు క్లియర్ చేయడానికి ఆర్థికశాఖ 20శాతం కమిషన్ తీసుకుంటుందంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలాంటి ఆరోపణలు ఎక్కువ అవుతుండటంతో.. ఆర్థిక శాఖ నుంచి దూరంగా ఉండాలని భావిస్తున్నారట భట్టి. అందుకే ఈ శాఖ మరెవరికైనా ఇవ్వాలని కోరుతున్నారట.ఇక ఇరిగేషన్‌శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్‌కుమార్ రెడ్డి కూడా



తన శాఖ మార్చాలని హైకమాండ్‌ను రిక్వెస్ట్ చేస్తున్నారట. అలాగే వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉన్న దామోదర రాజనర్సింహ సైతం తనకు శాఖ మార్చి విద్యాశాఖను ఇవ్వాలని కోరుతున్నట్లు ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మరోవైపు పొంగులేటి దగ్గర ఉన్న శాఖల్లో కూడా మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం జరుగుతోంది.ఇక ఇద్దరు మహిళా మంత్రులు సైతం తమ శాఖల్ని మార్పులు చేయాలని కోరుతున్నారట. మంత్రి సీతక్క తనకు ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ కావాలని కోరుతున్నారు. ఒక ఎస్టీ మహిళగా తమ వర్గానికి చెందిన శాఖను ఇవ్వాలని డిమాండ్ వినిపిస్తున్నారు. మరో మహిళా మంత్రి కొండా సురేఖ సైతం తన దగ్గర ఉన్న దేవదాయ, అటవీశాఖ కాకుండా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కావాలని కోరుతున్నారట.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొండా సురేఖకు ఈ శాఖ చేసిన అనుభవం ఉంది. అందుకే ఈ శాఖ కోసం ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది.ఇక అమాత్య బెర్తులు కన్ఫామ్ అని కాన్ఫిడెంట్‌గా ఉన్న వారు సైతం శాఖల విషయంలో ముఖ్యమంత్రికి తమ ఆలోచనలను చెప్పారట. ఇప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తనకు హోంశాఖ కావాలని బాహాటంగానే చెబుతున్నారు. మరోవైపు శాఖల పనితీరు.. కొందరు మంత్రులపై వస్తున్న అవినీతి ఆరోపణల నేపథ్యంలో.. శాఖల మార్పులు చేర్పులు చేయాలని సీఎం రేవంత్ కూడా గట్టి పట్టుదలతో ఉన్నారట. ఈ పరిస్థితుల నేపథ్యంలో పాత, కొత్త వారికి శాఖల కేటాయింపుల సందర్భంగా మార్పులు, చేర్పులు ఖాయమనే చర్చ జరుగుతోం ది.తెలంగాణ క్యాబినెట్ విస్తరణ అంశం తుదిదశకు వచ్చినప్పటికీ ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. క్లైమాక్స్‌లో ఛాన్స్ కొట్టేసేందుకు కొందరు ట్రై చేస్తుంటే.. మంత్రిగా బెర్త్ కన్ఫామ్ అయినవారు శాఖలపై దృష్టి పెట్టారు. మరోవైపు సీనియర్ మంత్రులు కూడా తమ శాఖలు మార్చాలని కోరుతున్నారు. ఎవరి ప్రయత్నాలు ఎలా ఉన్నా కాంగ్రెస్ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందనేది వేచి చూడాలి.

# ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్.

**-నేడు ఆయన వర్ధంతి**

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**



ఓటమి ఎరుగని ధీరుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్. క్రీ.శ. ఫిబ్రవరి 19, 1630వ సంవత్సరం వైశాఖమాసపు శుక్లపక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర గల శివనేరి కోటలో శహాజీ, జిజాబాయి పుణ్యదంపతులకు జన్మించాడు. వీరు మహారాష్ట్రలోని వ్యవసాయ కున్బీ కులానికి చెందినవారు. జిజాబాయికి శంభాజీ తర్వాత పుట్టిన కొడుకులు అందరూ మృతి చెందగా ఆమె పూజించే దేవత అయిన శివై (పార్వతి) పేరు శివాజీకు పెట్టింది.తండ్రి షాహాజీ నిజాంషాహీల ప్రతినిధిగా పనిచేస్తూ మొఘల్ రాజులకు వ్యతిరేకంగా అనేక యుద్ధాల్లో పాల్గొన్నాడు. షాజహాన్ దండయాత్ర చేసిన సమయంలో కీలకపాత్ర పోషించాడు. తన సహచరుడిని నిజాంషాహీ ప్రభువు హత్యచేయించడంతో తిరుగుబాటు బావుటాను ఎగురవేసి స్వతంత్ర మరాఠా సామ్రాజ్య స్థాపనకు నాంది పలికాడు. రాజ్య విస్తరణ కోసం చేసిన యుద్ధాలలో పరాజయాన్ని చవిచూశాడు. తండ్రి వద్ద యుద్ధవిద్యలు, రాజనీతి మెలుకువలు నేర్చుకున్న శివాజీ తండ్రి పరాజయాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి అనేక నూతన యుద్ధతంత్రాలను రూపొందించాడు. సకలవిద్యలను అవపోసన పట్టిన ఆయన మరాఠాసామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా తన వ్యూహాలను రచించాడు. 17 సంవత్సరాల వయస్సులోనే సూల్తానులలో యుద్ధాలకు తలపడిన శివాజీ బిజాపూర్ సామ్రాజ్యానికి చెందిన తోర్నా కోటను సొంతం చేసుకున్నాడు. యుద్ధ భయంకరుడుగా పేరుపొందిన అఫ్జల్‌ఖాన్ శివాజీ మెరుపు దాడులు, గెరిల్లా యుద్ధ పద్ధతులు తెలుసుకుని ఆయనను రెచ్చకొట్టేలా శివాజీకి ఇష్టదైవమైన భావానీదేవి ఆలయాన్ని కూల్చివేశాడు. అఫ్జల్ కుట్రలు తెలుసుకున్న శివాజీ ప్రతాప్‌ఘడ్ కోటలోసమావేశానికి అంగీకరిస్తాడు, ముందు జాగ్రత్తగా ఉక్కుకవచాన్ని ధరించి పిడిబాకును దాచుకుని చర్చలకు సిద్ధమవుతాడు.శివాజీ ని అంతమొందించడమే లక్ష్యంగా పెట్టుకున్న అఫ్జల్ కత్తితో శివాజీపై దాడి చేస్తాడు, ఉక్కుకవచం కారణంగా రక్షించబడిన శివాజీ వెంటనే పిడిబాకులో దాడిచేస్తాడు, సైనికాధికారి చేతిలో అఫ్జల్ ఖాన్ మరణించగా మెరుపుదాడుల్లో సైనాన్ని మట్టికరిపిస్తాడు. ప్రతాప్ ఘడ్ యుద్ధంతో శివాజీ కీర్తిప్రతిష్టలు భారతదేశమంతటా వ్యాపిస్తాయి. ఎందరో హిందూ రాజులు ఆయన కు సంఘీభావం తెలియజేస్తారు. అఫ్జల్‌ఖాన్ మరణాన్ని సహించలేని బిజాపూర్ సుల్తాన్ పదివేలమంది అతిబలవంతులైన సైనికులను శివాజీని అంతమొందించడానికి పంపిస్తాడు. ఐదు వేలమంది మరాఠా యోధులతో హరహరమహా దేవ అంటూ విజృంభించిన శివాజీ వారిని ఊచకోతకోశాడు.శివాజీ పరాక్రమాలను తెలుసు కున్న మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు ముందు జాగ్రత్తగా అపారమైన సైనికశక్తిని, సిద్ది జోహార్ అనే సైనికాధ్యక్షుడిని కొల్హాపూర్‌లో మోహ రిస్తాడు. సమీపంలోని పన్‌హాలా కోటలో వందలమంది అనుచరులతో ఉన్న శివాజీ విషయం తెలుసుకుని కోటను ంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తాడు. ఈ యుద్ధంలో అతిఎక్కువమంది సైనికులను కోల్పోయిన శివాజీ సంధికి అంగీకరిస్తాడు. ఈ సంధిలో భాగంగా శివాజీ సామ్రాజ్యం స్వతంత్ర్య రాజ్యంగా గుర్తింపు, సిద్ది జోహార్ విజయానికి బహుమతిగా పన్‌హాలా కోట దక్కింది. సుల్తానులతో శివాజీ చేసిన ఆఖరు పోరు పవన్ ఖండ్ యుద్ధం.శివాజీతో యుద్ధంలో ఎలాగైనా విజయం సాధించాలన్న లక్ష్యంతో ఔరంగజేబు తన మేనమామ షాయిస్తాఖాన్ వెంట లక్షకు పైగా సైన్యాన్ని, ఆయుధాలను ఇచ్చి దక్కన్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆదేశిస్తాడు. అయితే మొగల్‌సేనల ముందు మరాఠి సేనలు నిలువలేక పోతారు. ఓటమిని అంగీకరించిన శివాజీ పూణే వదిలి వెళ్లిపోతాడు. శివాజీ నిర్మించిన లాలామహల్‌లో షాయిస్తాఖాన్ నివాసం ఏర్పాటు చేసుకుని, శివాజీ దాడి నుంచి ముందస్తుజాగ్రత్తగా పూణే నగరమంతా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేసుకుంటాడు. మారువేషంలో వచ్చిన శివాజీ షాయిస్తాఖాన్ గదిలోకి చేరి కత్తితో దాడి చేస్తాడు. గాయపడిన ఖాన్ సైనికుల సహాయంలో ప్రాణాలు దక్కించుని ఔరంగజేబు వద్దకు చేరుతాడు. తిరిగి తన కోటను స్వాధీనం చేసుకున్న శివాజీ సూరత్ నగరంపై దాడి చేసి అపారమైన ధనాన్ని, ఆయుధాలను దోచుకుని తన సైన్యాన్ని బలోపేతం చేసుకు క్రమంగా మొఘలుల, బీజాపూర్ సుల్తానుల కోటలను ఒక్కొక్కటిగా స్వాధీనం చేసుకుంటాడు.మొఘల్ సర్దార్‌గా ఉండడానికి అంగీకరించి 23కోటలను, నాలుగు లక్షల రూపాయలను చెల్లిస్తాడు. ఔరంగజేబు తన పుట్టినరోజు సందర్భంగా శివాజీని , అతని ఆరేళ్ల కొడుకు శంభాజీని ఆహ్వానించి నిండుసభలో అవమానపరుస్తాడు. మరాఠీల తిరుగుబాటుకు బయపడి శివాజీని హతమర్చ కుండా అతిథిగృహంలోనే బందీచేస్తాడు. చాకచాక్యంతో అక్కడ నుంచి తప్పించున్న శివాజీ రహస్యంగా తన కార్యకలాపాలు నిర్వహిస్తూ 1674 నాటికీ లక్షమంది సుశిక్షితులైన సైన్యాన్ని, ఆయుధాలను, అశ్వాలను, గుఢాచారి వ్యవస్థను, నౌకా వ్యవస్థను ఏర్పాటుచేసుకుంటా డు. శ్రీశైలం వచ్చి అక్కడ భవానీదేవిని ధ్యానిస్తాడు. ఆయన భక్తికి మెచ్చిన దేవి ప్రత్యేక్షమై ఖడ్గాన్ని ప్రసాదిస్తుంది.(ఇప్పటికీ ఆ ఖడ్గం మ్యూజియంలో ఉంది.) మరాఠ సామ్రాజ్యాన్ని విస్తరించాలన్న ఆకాంక్ష, దేవి ఆశీస్సులు ఉన్న ఖడ్గంతో శివాజీ ఎన్నో కోటలను సులువుగా స్వాధీనం చేసుకున్నాడు. కొండ కోటను స్వాధీనం చేసుకోవడానికి అత్యంత గొప్ప సైనికాధికారిగా పేరు తెచ్చుకున్న తానాజీని పురమాయిస్తాడు శివాజీ. కోట నిర్మాణాన్ని క్షుణ్ణంగాపరిశిలించిన తానాజీ యశ్వంతి అనే ఉడుముకు తాడు కట్టి కొండపైకి విసిరి, ఆ తాడు హాయంతో కోటలోకి ప్రవేశించి కోటను స్వాధీనం చేసుకుంటాడు. అయితే ఈ పోరులో తానాజీ మరణిస్తాడు. కోటను గెలిచాం కాని సింహాన్ని కోల్పోయామని ఆవేదన చెందిన శివాజీ ఆ కోటను సింహఘడ్‌గా మార్చాడు. మరాఠాసామ్రాజ్యాన్ని వ్యాపించచేసిన శివాజీకి రాయఘడ్ కోటలో వేదపఠనాల మధ్య క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ ఛత్రపతి బిరుదును ప్రదానం చేస్తారు. ఎన్నో కోటలపై దండయాత్రలు చేసిన శివాజీ ఏ మతానికి చెందిన పవిత్రస్థలాలను ధ్వంసం చేయలేదు. మొగలులకు, సుల్తాన్‌లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన ఆయన కొలువులో అనేకమంది ముస్లింలు ఉండేవారు. సైన్యంలో మూడొంతులు ముస్లింలే. శివాజీకి సర్వసైన్యాధ్యక్షులుగా దౌలత్‌ఖాన్, సిద్ధిక, నావికాదళానికి ఇబ్రహీం ఖాన్, మందుగుండు విభాగానికి అధ్యక్షుడుగా సిద్ది ఇబ్రహీం బాధ్యతలు నిర్వహించేవారు. పరస్త్రీలను మాతృ సమానురాలుగా చూసిన గొప్ప వ్యక్తి శివాజి. గెరిల్లా విధానంలో పోరాటం, కొత్త ఆయుధాలను కనుగొవడం శివాజీ అవలంభించిన యుద్ధవై? పుణఅయాలే. 27 సంవత్సరాల పాటు సుదీర్ఘకాలం అనేక యుద్ధాలు చేస్తూ మూడువందల కోటలను తన ఆధీనంలో ఉంచుకుని, లక్షమంది సైన్యాన్ని తయారు చేసిన శివాజీ కొండలపై సాంకేతిక విలువలతో శత్రుదుర్భేధ్యమైన కోటలను నిర్మించడంలో ప్రపంచఖ్యాతిని సొంతం చేసుకున్నాడు. నాసిక నుంచి మద్రాసు వరకు 1200 కిలోమీటర్ల మధ్య 300 కోటలు నిర్మించాడు.

## ఇప్పటివరకు రూ. 80 కోట్లకు పైగా ఆదాయం



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** ఈ ఆర్థిక సంవత్సరం నకు గాను ఇప్పటివరకు పన్ను ద్వారా బల్దియా సుమారు రూ. 80 కోట్లకు పైగా ఆదాయం వసూళ్లు చేసినట్లు బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీవాకడే తెలిపారు.నగర పరిధి లోని హన్మకొండ అశోక టాకీస్ వద్ద గల ఈ సేవా కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేసి పన్ను వసూళ్ల తీరు ను పరిశీలించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ రెగ్యులర్ పన్ను వసూళ్ల తో పాటు ఆస్తి పన్ను పై 90% వడ్డీ మాఫీ పథకం ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా కూడా పన్ను లు వసూళ్లు జరిపి సుమారు రూ.80 కోట్ల కు పైగా వసూళ్లు జరిపినట్టు కమిషనర్ తెలిపారు. ఈ ఆర్థిక సం. పన్నులు చెల్లించడం తో పాటు ఆస్తి పన్ను పై 90% వడ్డీ మాఫీ పథకం వినియోగించుకోవడానికి సోమవారం చివరి రోజు అయినందున రంజాన్ పండుగ సెలవు ఉన్నప్పటికీ బల్దియా వ్యాప్తంగా మీ సేవా కౌంటర్లను నిర్వహిస్తూ పన్ను వసూళ్ల చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా డిప్యూటీ కమిషనర్ లు రవీందర్ రాజేశ్వర్ ఆర్ ఐ దేవ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి: ఎమ్మెల్యే నాయిని

**హన్మకొండ తెలంగాణ ముచ్చట్లు :** రాజ్యాంగ పరిరక్షణలో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో మరియు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించు కోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 47, 62, 63 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కాజిపేట చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ అంబేద్కర్ వారసత్వం మరియు విలువలను కాపాడటానికి మరియు దేశవ్యాప్తంగా గ్రామాలు మరియు పట్టణాలను ఐక్యత మరియు సామాజిక న్యాయం సందేశంతో అనుసం ధానించడానికి పాదయాత్ర నిర్వహిస్తున్నామని అన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపర్చింది బిజేపి పార్టీ ప్రపంచం మొత్తం ఆదర్శంగా భావించే మహాత్మా గాంధీని ఆయన సొంత దేశ పాలక పార్టీ నెమ్మదిగా తొలగిస్తోంది. అందుకే కాంగ్రెస్ ముందుకు సాగి బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు మహాత్మా గాంధీ వారసత్వాన్ని కాపాడుతోంది" అని అన్నారు. భారత దేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కుంటుంది. గత పదేళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజేపి రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ రాజ్యాంగ స్పూర్తిని దెబ్బతీస్తూ మోడీ మార్క్ పాలనా



సాగిస్తోంది. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ, గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారు. దేశ ప్రజలకు సమాన హక్కులు, సమన్యాయం కల్పిస్తూ రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్చను ప్రజాస్వామ్య స్పూర్తిని బిజేపి పాలకులు కాలరాస్తున్నారు. దేశంలో ఇటీవల పరిణామాలు సమాజంలో అశాంతిని నెల కోల్పుతూ విభేదాలు సృష్టిస్తూ రాజకీయ మనుగడ కోసం మత విద్వేషాలను రెచ్చ గొడుతు మరియు రాజ్యాంగం లౌకికవాదం పై బిజేపి దాడి చేస్తోంది. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు,జై భీమ్, జై సంవీదాన్ నినాదంతో ఉద్యమిద్దామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయశ్రీ రజాలి, తోట వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, మొహమ్మద్ అబూబాకర్, గుంటి కుమారస్వామి, వీరగంటి రవీందర్, జై భీం, జై బాపు జై సంవిధాన్ ఇంచార్జి డాక్టర్ పులి అనిల్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు మహమ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, తమ్మిడి మానస, నాగపురి లలిత, అరూరి సాంబయ్య, రంగు సుదీర్, గుంటి స్వప్న, పోగుల శ్రీనివాస్, సిరిల్ లారెన్స్, దొంగల కుమారస్వామి, చీకటి ఆనంద్, బుర్ర బాబు రావు, రాం ప్రసాద్ పాల్గొన్నారు.

## హైదరాబాద్ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన కలెక్టర్లు, కమిషనర్



**హైదరాబాద్/వరంగల్‌తెలంగాణ ముచ్చట్లు :** జిహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీవాకడే బుధవారం సందర్శించారు. జీహెచ్ ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్స్ఫర్ తయారీ స్టేషన్లను వారు పరిశీలించారు. హైదరా బాద్ లోని వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తున్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో ఇరువురు కలెక్టర్లు, కమిషనర్ అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చెత్తతో విద్యుత్తును ఉత్పత్తి చేయడం అద్భుతమని పేర్కొన్నారు. హైదరాబాద్ లోని చెత్తను జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీయమని కలెక్టర్లు కొనియాడారు. జవహర్‌నగర్ డంపింగ్ యార్డులో చెత్త నుంచి కరెంట్, గ్యాస్‌ను తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించామని, ఇదే తరహాలో గ్రేటర్ వరంగల్ లో అభివృద్ధి చేస్తామని చెప్పారు.డంపింగ్‌యార్డ్‌లో కొత్త టెక్నాలజీతో చేస్తున్న అధ్యయనాలు బాగున్నాయని వారు ఈ సందర్భంగా కితాబిచ్చారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై స్టడీ టూర్‌లో భాగంగా డంపింగ్‌యార్డ్‌ను సందర్శించిన కలెక్టర్లు అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుండి వేరు చేయడానికి అనుసరిస్తున్న ఆధునిక పద్ధతులు, వ్యర్థ పదార్థాల ద్వారా వివిధ రకాల ఉత్పత్తి, నిర్వహణ గురించి కలెక్టర్లు, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ లకు ఘన వ్యర్థాల నిర్వహణ చేపడుతున్న రాంకీ సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాంపూర్ డంపింగ్ యార్డు ను జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ వద్ద సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణ బాధ్యతలను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిధులు జిడబ్ల్యూఎంసీ కు శుక్రవారం సందర్శించి రాంపూర్ డంపింగ్ యార్డ్ వద్ద శాశ్వితప్రతిపాదికన అనుసరించవలసిన పద్ధతులను, సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూఎంసీ ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, సంబంధిత అధికారులు, రాంకి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి భూములపై బీజేపీ, బీఆర్ఎస్ రాద్ధాంతం

### టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్



**వరంగల్ తెలంగాణ ముచ్చట్లు ):** హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలో400 ఎకరాల ప్రభుత్వ భూమిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోర్టుల్లో కొట్లాడి సాధించిందని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు అవి హెచ్.సి.యూ. భూములు అని రాద్ధాంతం చేయడం వారి అవగాహనా రాహిత్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. బుధవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వాస్తవానికి ఈ 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు 2003లో ఐఎంజీ అకాడమీస్ సంస్థకు కేటాయించారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఐఎంజీ అకాడమీస్ సంస్థకు భూమిని కేటాయించిన ఉత్తర్వులను రద్దు చేసి, 2006 నవంబరులో ఏపీ యూత్ అడ్వాన్స్ మెంట్ టూరిజం, కల్చరల్ డిపార్టుమెంటుకు కేటాయించడం జరిగింది. అయితే, తమకు కేటాయించిన భూమి బదలాయింపు రద్దుపై ఐఎంజీ అకాడమీస్ సంస్థ 2006లో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది.అందులో ప్రతివాదులుగా న్యాయ, శాసన వ్యవహారాలశాఖ, యూత్, టూరిజం, కల్చరల్ డిపార్టుమెంట్, క్రీడాశాఖ వీసీ, ఎండీతోపాటు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, శేరిలింగంపల్లి తహసీల్దార్, పైన అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలను చేర్చడం జరిగింది. ఈరోజు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నట్లుగా ఆ భూములు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీవి అయితే హెచ్.సి.యూ అధికారులను కూడా కేసులో ప్రతివాదులుగా చేర్చేవారు కదా? దీన్నిబట్టి ఈ భూములు సెంట్రల్ యూనివర్సిటీవి కావని స్పష్టమవుతుందని బండి సుధాకర్ గౌడ్ వివరించారు. వాస్తవాలు ఇలా ఉంటే రాజకీయ కుట్రలు చేస్తూ, ప్రసార మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారాలు చూస్తూ, విద్యార్థులను రెచ్చగొడుతున్నారని దుయ్యబట్టారు. ఐఎంజీ అకాడమీస్ సంస్థకు వ్యతిరేకంగా 2004లో హైకోర్టులో తీర్పు రావడంతో రావడంతో, ఆ సంస్థ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ స్పెషల్ లీవ్ పిటిషన్ 9265/ 2024 ద్వారా సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేయడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టు కూడా ఈ భూములు ప్రభుత్వానివేనని తీర్పునివ్వడంతో సుదీర్ఘ పోరాటంలో రాష్ట్ర ప్రభుత్వ వాదనను బలంగా వినిపించి అన్యాయం కానున్న భూములను రేవంత్ సర్కారు కాపాడిందన్నారు. ఇది చూసి ఓర్వలేని కుహనా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలతో అమాయక విద్యార్థులను రెచ్చగొడుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. ఎవరు అవునన్నా, కాదన్నా.. కంచ గచ్చిబౌలి ప్రభుత్వ భూముల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐటీ అభివృద్ధి చేసి తీరుతుందన్నారు. వాస్తవాలను వక్రీకరించి, తప్పుడు ప్రచారాలతో విద్యార్థులను రెచ్చగొట్టే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులపై చట్టపరమైన, న్యాయపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు.

# నీటి కొరత షురూ..

**హైదరబాద్, తెలంగాణ ముచ్చట్లు :** హైదరాబాద్ నగరంలో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. నగర అభివృద్ధి వేగంగా జరుగుతున్నప్పటికీ.. దీని ప్రభావం భూగర్భ జలాలపై తీవ్రంగా పడింది. ఇటీవల జలమండలి జరిపిన ఒక సర్వేలో హైదరాబాద్ పరిధి లోని చాలా ప్రాంతాల్లో భూగర్భ జలాలు తీవ్రమైన స్థాయిలో పడిపోవడం గుర్తించబడింది. ఔటర్ రింగ్ రోడ్డు వరకూ 948 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్వహించిన సర్వేలో.. కేవలం 27 చదరపు కిలోమీటర్ల లోనే జలమండలి సూచించిన స్థాయిలో జలాలు ఉన్నాయని.. మిగతా 921 చదరపు కిలోమీటర్లలో ఈ జలాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్న ట్లు నిర్ధారించారుపరిణామం.. నగరంలోని అత్యంత అభివృద్ధి చెందిన ప్రాంతాలైన హైటెక్ సిటీ, మాదాపూర్, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో కూడా తీవ్ర ప్రభావాన్ని చూపింది. జలమండలి చేసిన సర్వేలు ఈ ప్రాంతాల్లో భూగర్భ జలాలు దాదాపు లేనట్టుగా సూచిస్తున్నాయి. ప్రత్యేకంగా.. ఎఐఇం చుట్టూ దాదాపు 5 కిలోమీటర్ల పరిధిలోని ప్రాంతాలలో వర్షపు నీరు ఎక్కడా భూమిలోకి రాకుండా సిమెంట్ పల్లాలు, ఇతర నిర్మాణాలు అడ్డుకుపోతున్నాయని గుర్తించారు.గత ఏడాది కంటే వర్షపాతం ఎక్కువ అయినప్పటికీ.. అందులోని నీరు ఎక్కువగా గ్రౌండ్‌వాటర్‌కు చేరకుండా నే.. మూసీ నదిలోకి లేదా డ్రైనేజీ ద్వారా వెళ్లిపోతున్నట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితుల వల్ల.. నగరంలోని ప్రజలు 11,000 ట్యాంకర్లను ప్రతిరోజూ తమ అవసరాల కొరకు బుక్ చేస్తున్నారు. 2024లో.. నగరంలో 586 వాటర్ ట్యాంకర్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. కానీ ఇప్పుడు 678 వాటర్ ట్యాంకర్లు వినియోగంలో ఉన్నాయి.ఈ పరిస్థితికి పరిష్కారం చూపడానికి జలమండలి 81 వాటర్ ఫిల్లింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసింది. కానీ ఈ డిమాండ్ పెరిగిపోవడంతో.. జలమండలి మరో 17 కొత్త స్టేషన్లను ప్రారంభించడానికి సిద్ధమైంది. హైదరాబాద లోని అగ్రనగరాలు.. హైటెక్ సిటీ, శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, నిజాంపేట్, మాదాపూర్, ప్రగతి నగర్, మణికొండ, ఎస్సార్ నగర్ ప్రాంతాలు ఇప్పటికే అత్యధికంగా వాటర్ ట్యాంకర్ల డిమాండ్‌ను ఎదుర్కొంటున్నాయి. పలు అపార్ట్మెంట్లలో బోర్లు పని చేయక.. వాటర్ ట్యాంకర్లపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది.ఈ పరిస్థితి.. పర్యావరణ రక్షణకు సంబంధించిన ప్రాముఖ్యతను మరింత పెంచుతుంది.

# తీవ్రరూపం దాలుస్తున్న హెచ్ సీయూ భూముల వివాదం

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** సంక్షేమ పథకాలను అమలు చేయాలంటే.. ప్రభుత్వానికి భూముల వేలం వేయక తప్పని పరిస్థితి. ఎప్పటి నుంచో ఈతతంగం జరుగుతుంది. ఇది కొత్తేమీ దకాదు. కాకుంటే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అని విద్యార్థులు ఆందోళనకు దిగడం, దీనికి రాజకీయ రంగు పులుము కోవడంతో ఒకింత ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ హెచ్.ఎం.డీ.ఏ పరిధిలోని భూములను విక్రయించడంతో పాటు వేలం వేయడం ద్వారా వచ్చిన అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా వినిపిస్తుంది. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హాఆమీలను అమలు చేయాలంటే అవసరమైన నిధులు అవసరం. హెచ్.సి.యూ భూములను ఇంచు కూడా తీసుకోలేదు కేంద్రం నుంచి నిధులు అందక.... ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉండటంతో కేంద్రం నుంచి అంత సహకారం అందదన్నది అందరికీ తెలిసిందే. ప్రత్యేక నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదలయ్యే అవకాశాలు లేవు. ఇక ఆదాయాన్ని పెంచుకునేందుకు కూడా ప్రజలపై పన్నుల భారాన్ని పెంచాలన్నా అది ప్రభుత్వానకి చెడ్డపేరు తెస్తుందన్న భావన కాంగ్రెస్ నేతల్లో ఉంది. ఇటు ప్రజలపై ఛార్జీల భారం మోయలేక, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాక పోవడంతో హామీలను అమలు చేయాలన్నా ప్రభుత్వానికి భూముల వేలం తప్పని సరి. అయితే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి పక్కనే ఉన్న భూముల జోలికి పోవడమే ఇప్పుడు ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారింది. కొద్ది రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. వారంతా హెచ్.సి.యూకి చెందిన భూములను ఎలా విక్రయిస్తారని వారు ప్రశ్నిస్తున్నారు. అయితే ఇది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందని భూములు కావని, గతంలోనే ప్రభుత్వానికి ఈ భూముల బదలాయింపు జరిగిందని, న్యాయస్థానాల్లో కూడా కేసులు నడిచాయని ప్రభుత్వ గుర్తు చేస్తుంది. గత రెండు రెండో రోజుల నుంచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలో జేసీబీలు చదును చేస్తుండటంతో విద్యార్థులు ఆందోళనకు దిగారు. వీరికి బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తోడయ్యారు. దీంతో ఇది ప్రభుత్వానికి తలనొప్పిగా మారి చికాకును కల్గిస్తుంది. అందువల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులుతో సమావేశమయై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంపై ఆయన సమీక్ష జరిపారు. ప్రజా సంఘాలతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా సమావేశమై వారికి ఈ భూముల బ్యాక్ గ్రౌండ్ ను వివరించే ప్రయత్నం చేశారు. ఇవి ప్రభుత్వానికి చెందిన భూములు కావడంతోనే తాము వేలం వేయడానికి నిర్ణయించామని, కంచె గచ్చిబౌలిలో గతంలో ఈ స్థలం ప్రభుత్వానికి హెచ్.సి.యూ స్వాధీనం చేయడంతో దానికి ప్రత్యామ్నాయంగా భూమిని కూడా కేటాయించినట్లు గుర్తు చేశారు. మొత్తం మీద ఆదాయం పెంచుకోవాలన్న కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నానికి రాజకీయ పార్టీలు గట్టిగానే అడ్డుకుంటున్నాయి. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టండి: మేయర్



**వరంగల్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరం లో నీటి సరఫరా తీరును పరిశీలించే క్రమం లో మేయర్ బుధవారం నగర పరిధి లోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ తో పాటు ధర్మ సాగర్ నుండి 1000 ఏం ఎల్ డి డయా పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా జరిగే వాల్వ్ ను కడిపికొండ రాజీవ్ గృహ కల్ప ప్రాంతం లో మేయర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలిం చారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడు తూ రాంపూర్ ఖిలా వరంగల్ ప్రాం తంలో నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడి నట్లు తన దృష్టికి రావడం జరిగిన నేపథ్యం లో కడిపికొండ ప్రాంతం లో వాల్వ్ ను పరిశీలించడం జరిగిందని నీటి సరఫరా లో ఏర్పడ్డ అవాంతరాలకు గల కారణాలను అధికారులను మేయర్ అడిగి తెలుసుకొని మాట్లాడుతూ హన్మకొండ వరంగల్ ప్రాంతాలకు నీటి సరఫరా లో ఇబ్బందులు లేకుండా ఇరు ప్రాంతాలకు సమానం గా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని లీకేజీల ద్వారా నీటి వృథా జరిగే అవకాశం ఉన్నం దున ఎప్పటికపుడు అరికట్టి నీటి సరఫరా సక్రమం గా జరిగేలా ఏ ఈ లు నిత్యం క్షేత్ర స్తాయి లో పర్య టిస్తూ నీటి సరఫరాలో ఏర్పడే సమస్యలను పరిష్క రించాలని డిఈలు వారి పని తీరును పర్యవేక్షిం చాలని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ లు శ్రీనివాస్ రవి కుమార్ సంతోష్ బాబు మహేందర్ మాధవి లత డిఈలు సారంగం కార్తీక్ రెడ్డి ఏఈలు రామన్న మొజామిల్ మేనక హబీబ్ పాల్గొన్నారు.

## బీసీ పోరు గర్జనలో పాల్గొన్న నాయకులు



**చిన్నకోడూర్, తెలంగాణ ముచ్చట్లు :** ఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన బీసీ మహాపోరు గర్జనలో సిద్దిపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కంకటి నవీన్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిసె ప్రభు, చిన్నకోడూరు మండల ఉపాధ్యక్షులు ముత్తి మహేష్ బాబు పాల్గొన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వెంటనే 42% రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం పంపినటువంటి బిల్లును పార్లమెంట్లో ఆమోదించాలని కోరారు. గల్లీలో ఒకలాగా ఢిల్లీలో ఒకలాగా బిజెపి వ్యవహరించకూడదన్నారు.

## భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలి

**శాయంపేట తెలంగాణముచ్చట్లు ):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కొమ్ముల శివ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే హెచ్సీయూ భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. యూనివర్సిటీ భూములను అమ్మ కానికి పెడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమా డుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే కాలంలో విద్యార్థులు, ప్రజల చేతుల్లో కాంగ్రెస్ పార్టీ



ప్రభుత్వాన్ని బొంద పెట్టడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మైలారం గ్రామ మాజీ సర్పంచ్ అరికెళ్ల ప్రసాద్, కూతాటి రమేష్, బిఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, బిఆర్ఎస్వి జిల్లా నాయకులు అరికిల్ల వెంకట్, తట్ల సాయి, ధైనంపల్లి రాజేష్, శశి, మెండు నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు

**వరంగల్ తెలంగాణ ముచ్చట్లు :** వరంగల్ పోలీసు కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం హైటెక్ వ్యభిచార ముఠా గుట్టు రట్టు చేశారు. నగరంలోని సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధి పోస్టల్ కాలనీలోని ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వ హిస్తున్న మహిళ, విటులను టాస్క్‌ఫోర్స్, సుబేదారి పోలీసులు సంయుక్తంగా రైడ్ చేసి అరెస్టు చేశారు హనుమకొండ జిల్లా చెందిన ఓ మహిళ ఇల్లు కిరాయికి తీసు కొని ఇతర రాష్ట్రాల నుండి మహిళలను రప్పించి అత్యంత రహస్యంగా ఎవరికి అనుమానం రాకుండా వ్యభి చారం నిర్వహిస్తున్నది జనగామకు చెందిన బంతిని అశోక్, కరుణాకర్ ఘన్‌పూర్‌కు చెందిన వడ్లకొండ రమేష్, కాజీపేటకు చెందిన బొల్లి శ్రీనివాస్ ఇద్దరు మహిళలతో ఒప్పందం కుదుర్చుకొని వ్యభిచారం చేస్తుం డగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. పోలీసులు బాధిత మహిళలను కాపాడి రెస్క్యూ హోంకు తరలించారు. వ్యభిచార నిర్వాకురాలు లలిత, విటులను అదుపు లోకి తీసుకున్నారు. విటుల నుంచి 5 సెల్‌ఫోన్స్, రూ.2,450 నగదు, కండోమ్ ప్యాకెట్స్ స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ.మధు సూదన్ మాట్లాడుతూ ఎవరైనా ఆర్గనైజ్డ్‌గా ఏర్పడి మహిళలతో వ్యభిచారం చేయిం చి నట్లయితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. పద్ధతి మార్చు కోకుంటే నిర్వాహకులపై పీడీయాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్‌కు సన్మానం



**పరకాల, తెలంగాణ ముచ్చట్లు :**
మలక్ పేట్ ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ అంబీరు మహేందర్ ప్రమా ణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో పరకాల పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి ముందుకు సాగాలన్నారు. ఈ కార్య క్రమంలో పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ పరకాల కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, నడి కూడా మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్, పరకాల సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకు రాజు, నల్లెల్ల అనిల్ కుమార్, బొమ్మ కంటి చంద్రమౌళి, బొచ్చు అనంత్, యూత్ కాంగ్రెస్ నాయకులు దొమ్మటి కృష్ణ కాంత్, మంద శ్యామ్, అల్లం శ్రీరామ్, బొచ్చు సంపత్, బొచ్చు అనిల్, బొచ్చు రాజు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**పరకాల, తెలంగాణ ముచ్చట్లు :** ఈ నెల 27 తేదీన ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. హనుమకొండలోని ఆయన నివాసంలో నియోజక వర్గంలోని పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికూడ, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం, జిడబ్ల్యు ఎంసి పరిధిలోని 15,16,17 డివిజన్లలోని సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను మోసం చేసిందన్నారు.నేడు గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు తిరిగలేని పరిస్థితుల్లో ఉన్నారని,15 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతకు బయపడే స్థానిక సంస్థ ఎన్నికలకు పోవడంలేదని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధిచెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరూ మరికొంత కాలం ఓపిగ్గా సమన్వయంతో ఉండాలనికాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలపాలన్నారు.పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతికార్యకర్తకు పార్టీ అండగా ఉండాలనిఎవరి బెదిరింపులకు భయపడాల్సిన అవసరంలేదన్నారు. ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని, ప్రజలకు అండగా ఉండాలన్నారు.ఈ నెల 27న ఎల్కతుర్తి శివారులో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో నియోజకవర్గం నుండి తరలి వెళ్లాలని,రేపటి నుండి ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు గ్రామాలలోకి వెళ్లి సమావేశాలు నిర్వహించాలని సూచించారు.ఏ గ్రామం నుండి ఎంతమంది పార్టీ శ్రేణులు సభకు వస్తున్నారో,కావాల్సిన వాహనాల జాబితా సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ, పరకాల, నడికూడా, ఆత్మకూరు, దామెర, గీసుగొండ, సంగెం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీచర్ రవికుమార్‌కు అవార్డుల వెల్లువ

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
వెనిశెట్టి జగదీశ్వరయ్య, వెనిశెట్టి విజయలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సేవా సమితి ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పలివేల్పుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వికలాంగులు వెనిశెట్టి రవికుమార్ సేవలను గుర్తించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అనేక సేవా సంస్థలు అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో, జిల్లా స్థాయిలో అవార్డులను అందజేశాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీచే పరీక్షా పే కార్యక్రమంలో ప్రశంసలను, భారత రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ నుండి 2009 న్యూ ఢిల్లీ విజ్ఞాన్ భవన్లో రోల్ మోడల్ పురస్కారాన్ని వెనిశెట్టి రవికుమార్ అందుకున్నారు. అంతేగాక ఎన్‌డి టీవీ టీచింగ్ ఎక్సలెన్సీ,బ్రెయిన్ ఫీడ్ సంస్థ ఐడిటీఎం సంస్థ అబ్దుల్ కలాం, బెంగుళూరు తెలుగు తేజం వారి స్ఫూర్తి అవార్డు,ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం వారి విద్యా సేవా పురస్కారం,ఐటిపీఏ సంస్థ పురస్కారం లతో పాటు,రాష్ట్ర స్థాయిలో ఎఫ్.టి.సీసీఐ. డిజబుల్డ్ ఎక్సలెన్స్ అవార్డు, విజయవాడ వాసవి క్లబ్ నంది అవార్డు,కన్నతల్లి ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో నంది సేవా పురస్కారం, హనుమకొండ లయన్స్ క్లబ్,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, పొట్టి శ్రీరాములు కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో పురస్కారాలు అందుకున్నారు. ఇటీవల మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండా సురేఖ,సీతక్క,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు,హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య లచే వెనిశెట్టి రవికుమార్ ప్రశంసలు, అవార్డులు అందుకున్నారు.

## పేదలందరికీ సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం




**వర్ధన్నపేట, తెలంగాణ ముచ్చట్లు :**వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని కట్ర్యాల గ్రామంలో బుధవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడీ ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంక ల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఉగాది, రంజాన్ పండుగల శుభసందర్భంగా దారిద్రరేఖకు దిగువనున్న పేద వారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. రాష్ట్రంలోని 2కోట్ల 61లక్షల మందికి పేదలకు తలకు ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తున్నామని తెలిపారు. అందుకు 10600 కోట్లు కేటాయించింది అయిన ప్పటికీ ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది పేదలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్టు ఎమ్మెల్యే నాగరాజు తెలియజేశారు. పేదలు దొడ్డు బియ్యం తినలేకపోవడం వలన పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు రీ సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యం లోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఆలోచనతో, పేద వారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో కట్ర్యాల గ్రామ పంచాయితీ కార్యదర్శి బుస్స శ్రీనివాస్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, సహృదయ అనాధ వృద్ధ ఆశ్రమం నిర్వాహకులు మహమ్మద్ చోటే బాయ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు,కట్ర్యాల ఇందిరమ్మ కమిటీ మెంబెర్ నాపెల్లి రవీందర్,జిల్లా నాయకులు శ్రీపాది సతీష్, వర్ధన్నపేట కాంగ్రెస్ మండల మైనార్టీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ మెంబెర్ మహమ్మద్ అక్బర్, వర్ధన్నపేట మండల నాయకురాలు, కట్ర్యాల ఇందిరమ్మ కమిటీ మెంబెర్ తీగల సునీత,వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసి సెల్ కార్యదర్శి గజ్జల సదయ్య,కట్ర్యాల ఇందిరమ్మ కమిటీ మెంబెర్ తాటికాయాల కుమార్, కాంగ్రెస్ నాయకులు శ్రీపాది హరికృష్ణ, ఎలికట్టే రాజు, కట్ర్యాల కారోబార్ తాటికాయాల రమేష్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంధుల పాఠశాలలో అన్నదానం



**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**
యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన “అబ్దుల్ అజీజ్ – అఫ్షన్ “ దంపతుల కుమార్తె “ అబ్దుల్ మాహీర అనమ్ “ పుట్టినరోజు సందర్భంగా “అబ్దు ల్ అజీజ్ – అఫ్షన్ “ దంపతుల సహకారంతో లూయిస్ అంధుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో ఉన్న చిన్నారులకు 394వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో “అబ్దుల్ అజీజ్ – అఫ్షన్, అబ్దుల్ మాహీర అనమ్, అబ్దుల్ ఖాలిఖ్, జురేఖ, ముజీబ్, కుటుంబ సభ్యులు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ పాల్గొన్నారు.

## బొమ్మల కట్టయ్య సేవలు మరువలేనివి




**చిట్యాల, తెలంగాణ ముచ్చట్లు :** అంబేద్కర్ ఆశయాలు సిద్ధాంతాలు కొనసాగిస్తూ మహనీయుల భావజాలాన్ని ముందుకు తీసుకెళుతు దళిత బడుగు బలహీన వర్గాల సమస్యలపై నిరంతరం పోరాడిన ప్రజారత్న అవార్డు గ్రహీత బొమ్మల కట్టయ్య సేవలు మరువలేనివి అని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు బుధవారం చిట్యాల మండల కేంద్రంలో బొమ్మల కట్టయ్య 81వ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పుల్ల మల్లయ్య మాట్లా డు తూ మారుమూల ప్రాంతాల్లో అంబేద్కర్ ఆశయాలు ఆలోచనలు ప్రజలకు తెలి యజేయుచు అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయడానికి ఎంతో కృషి చేశారన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల ప్రచార కార్యదర్శి కటుకూరి రాజు మండల నాయకులుఆరే పెల్లి నర్సింహా రాములు సరి గోమ్ముల రాజేందర్ పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే



**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం మల్లారం గ్రామపంచాయతీలో ఆహార భద్రత కార్డు లబ్ధిదారులకు పినపాక శాసనసభ సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు చేయూత, రైతు బజార్, రుణమాఫీ, ఆత్మీయ భరోసా, పథకాలతో పాటు పేదలకు సన్నబియ్యం అందిస్తున్నామన్నారు. పథకాలకు అర్హులైన వారందరూ మండల కార్యాలయంలో అప్లై చేయాలని అందరికీ తప్పకుండా న్యాయం జరుగుతుందని, 6 గ్యారంటీలు తప్పకుండా నెరవేరుస్తారని. అలాగే ఇందిరమ్మ ఇండ్లు రానివారు సంబంధిత అధికారులకు కలిసి తమ అప్లికేషన్ మళ్లీ ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి. అద్దంకి నరేష్, మండల డెవలప్మెంట్ అధికారి సునీల్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ సీనియర్ సహాయకులు శ్రీనివాస్ రావు జూనియర్ అసిస్టెంట్ సురేష్ సందీప్, పంచాయతీ కార్యదర్శిలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**వరంగల్,తెలంగాణ ముచ్చట్లు :** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ప్రజా ధర్నాను జయప్రదం చేయాలని వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో ఆ పార్టీ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట మధ్య భారతంలో ఆదివాసి జాతి ప్రజలపై కేంద్ర రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని డిమాండ్ చేశారు . ఆదివాసీ ప్రజలు జల్ జంగిల్ జమీన్ ఇజ్జత్ హమరా హై అంటూ , అడవిని అడవిలోని సహజ సంపద ,ఖనిజ సంపద వనరులను కాపాడుకునేందుకు పోరాడుతున్నారని వారిపై బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రూర మారణ కాండను అమలు చేస్తున్నాయనిఅన్నారు .ఆదివాసి గిరిజన ప్రజల హక్కుల రక్షణ కోసం రాజ్యాంగంలోని ఐదు ఆరు షెడ్యూల్లో చేసిన చట్టాలను మోడీ అమిత్ షా ప్రభుత్వం కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నదని విమర్శించారు. ప్రత్యేకించి చత్తీస్ గడ్ రాష్ట్రంలో ఆదివాసుల మీద పెద్ద ఎత్తున అణచివేత, నిర్బంధము, జాతి హననాన్ని కొనసాగిస్తున్నదని ఈ హత్యాకాండ బహుళ జాతి సంస్థలకు ,దళారీ నిరంకుశ కార్పొరేట్ సంస్థలకు అడవులను కట్టబెట్టేందుకైనని ఇది ఆదివాసి జాతి మనుగడకి




ప్రమాదం అన్నారు. 2024 జనవరి నెల ప్రారంభం నుండి మొదలుపెట్టిన ఆపరేషన్ కగార్ నేటి వరకు వందలాది మంది ఆదివాసీలను అలాగే మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను ఎన్కౌంటర్ ల పేరుతో చంపేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి కూటమి నేతృత్వంలో జరుగుతున్న ఈ మరణకాండపై అన్ని జాతీయ ప్రాంతీయ పార్టీలు గొంతు ఎత్తాలనే భావన నుండే ఆపరేషన్ కగార్ నిలుపుదల కోసం ఐక్య కార్యాచరణ ఏర్పాటుకు ముందుగా ఈ , కార్యక్రమమును నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ ధర్నాను జయప్రదం వివిధ వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్ ఎలకంటి రాజేందర్ బండి కోటేశ్వరరావు బన్న నరసింగం మన్నే కరుణాకర్ ఎండి అక్బర్ పాల్గొన్నారు.

# హెచ్‌సీయూ భూముల జోలికి వెళ్లవద్దు: ఏబీఎస్‌ఎఫ్

**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు :**

రాష్ట్రంలో విద్యార్థులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్యార్థి లోకం తగిన బుద్ధి చెప్పాలని ఏబిఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రేవంత్ రెడ్డి ప్రభుత్వం లాక్కోవడాన్ని నిరాషిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే వారిపై లాఠీ చార్జ్ చేయడాన్ని నిరసిస్తు కాకతీయ యూనివర్సిటీ లైబ్రరీ ముందు ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం మంద నరేష్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని విద్యార్థులు విద్యార్థి సంఘాల నాయకులు పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసి కేసులు పెట్టడం సిగ్గు చెటని అన్నారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుల్డోజు రులను పెట్టి మూగజీవాల ప్రాణాలు తీయడం చాలా బాధాకరం అని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు గత వారం రోజుల నుండి మా యూనివర్సిటీ భూములను వేలం వెయ్యద్దు అని ఉద్యమాలు చేస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జిలు చేపిస్తూ అరెస్టులు చేస్తున్నారన్నారు కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు యూనివర్సిటీ భూములను కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు విద్యార్థులు కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో దొరల రాజ్యం నడు



స్తుందన్నారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి స్పందించి యూనివర్సిటీ విద్యార్థులకు విద్యార్థి సంఘ నాయకులకు క్షమాపణలు చెప్పి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికి వెళ్ళమని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పాలన్నారు లేదంటే రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు మద్దతుగా విద్యార్థి ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏభి ఎస్ఎఫ్ కెయూ నాయకులు అర్షం చరణ్ పోతుల విష్ణు కొమ్ము మధు విజయ్ విష్ణు కిరణ్ సాయి రవి రమేష్ వెంకటేష్ సురేష్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పెంచాలి: పీడీఎస్‌యూ




**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** డిగ్రీ సెమిస్టర్ ఎగ్జామ్ ఫీజు గడువు ఈరోజుతో ముగుస్తుంది కానీ వరుసగా వచ్చిన సెలవుల కారణంగా అనేకమంది విద్యార్థులు సమయానికి ఫీజులు కట్టలేకపోయారని పిడిఎస్యు హనంకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంజిత్ కుమార్ వంశీకృష్ణ అన్నారు. ఈ మేరకు ఎగ్జామ్ ఫీజు గడువును పెంచి విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు అన్వేష్, ప్రేమ్ రాజ్ పాల్గొన్నారు.

## హెచ్‌సీయూ భూముల వేలాన్ని విరమించుకోవాలి

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపివేయాలని,వెంటనే ఆ భూములను యూనివర్సిటీ యాజమాన్యానికి అప్పగించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ కాకతీయ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని అన్ని విభాగాల తరగతులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేయూ ఎబివిపి అధ్యక్షుడు మేరుగు సాయి కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం తెస్తామంటూ ప్రగల్భాలు పలుకుతూ ఆ ఇందిరమ్మ రాజ్యం లో ఏర్పడిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కోవడం విడ్డూరంగా



ఉందని అన్నారు. రేవంత్ రెడ్డి నీచ రాజకీయాలు మానుకోని విద్య వ్యవస్థ పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే 400 ఎకరాల భూమిని హెచ్‌సీయూ యాజమాన్యానికి అప్పచెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు ప్రశాంత్, పూజ, సంయుక్త, సాయి ప్రియ, శివ తదితరులు పాల్గొన్నారు.

## సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలి

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** ఏప్రిల్ 3న రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల సెక్రటేరియట్ ముట్టడిని విజయవంతం చేయాలని పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ సి యు భూములను కాపాడుకునే బాధ్యత విద్యార్థుల పై ఉందని అన్నారు ఈరోజు హెచ్ సియు భూములను వేలం వేసివారు మరి రేపు మరో యూనివర్సిటీ భూములను వేలం వేయడానికి సిద్ధమైతారని అటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము , హెచ్ సి యు భూములను కార్పొరేట్ శక్తులకి కట్టబెట్టే కుట్ర భాగంగానే విద్యావ్యవస్థను మొత్తము కార్పొరేట్ పరం చేయడానికి పూనుకున్నారని అందుకుగానే విద్యారంగానికి బడ్జెట్లో తక్కువ నిధులను కేటాయిస్తూ స్కాలర్షిప్ ఫీజ్ రింబర్స్మెంట్ విడుదల చేయకుండా ఈరోజు ప్రభుత్వ యూనివర్సిటీలను ధ్వంసం చేసే పనిలో నిమగ్నమైందని అన్నారు . యూనివర్సిటీల భూములను రక్షించుకునే బాధ్యత విద్యార్థులపై ఉన్నదన్నారు విద్యార్థుల ఉద్యమానికి ప్రజా సంఘాలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు .



# కాంగ్రెస్ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి

**కుత్బుల్లాపూర్, తెలంగాణ ముచ్చట్లు :**

రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 7, 8, 9 డివిజన్లలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో కుత్బుల్లాపూర్ నియో జకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి , కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ , టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యక్రమాల ద్వారా ప్రజలకు




ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి ఉపయోగపడుతుందని, తద్వారా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవే యడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరే టర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ ముని సిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షు రాలు కడియాల ఇందిర , మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్, శ్రీశైలం యాదవ్, రవి, నాని, వర్మ రాజు, రమేష్, మల్లికార్జున్, గంగాధర్, శ్రీనివాస్, విష్ణు, చిరంజీవి, వాసు, వీరబాబు, రఫాత్, హరియా నాయక్ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని నెలకొల్పండి



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** హనుమకొండ జిల్లాలో భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని హనుమకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్సు డిపో ఎదురుగా ప్రభుత్వ స్థలంలో లేదా వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పక్కన గల కంపోండ్‌కు అనుకొని ఉన్న బాల వికాస వాటర్ ప్లాంట్ సెంటర్‌లో ఏప్రిల్ 5 వ తేదీన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహా భూమి పూజ చేయాలని మహానీయుల జయంతి ఉత్సవాల కమీటి ఆద్వర్యంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ డిడికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల జిల్లా కమిటీ నాయకులు పుట్ట రవి,అంకేశ్వరపు రాంచందర్ రావు, చుంచు రాజేందర్, రడపాక పరంజ్యోతి,బండారి సురేందర్, గద్దల సుకుమార్,సింగారపు రవి ప్రసాద్ లు మాట్లాడుతూ జిల్లాలో చాల సంవత్సరాలుగా విగ్రహాన్ని నెలకొల్పాలని జిల్లా కలెక్టరులకు విన్నవించిన కనీసం స్పందించకుండా కాలయాపన చేశారని, ఖచ్చితంగా ఈ జయంతికి భూమి పూజ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కిషన్,బొర్ర సంపూర్ణ, ఎర్ర చంద్రమౌళి, చిలువేరు సంపత్, కూనమళ్ళ అనిత,కేయూ జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుంది

**చిన్నకోడూరు, తెలంగాణ ముచ్చట్లు :**తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న నిరుపేదలకు ప్రతి నెల సన్న బియ్యం అందజేస్తాం అని కాంగ్రెస్ ది ప్రజా సంక్షే మ ప్రభుత్వం అని చిన్నకోడూరు మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు బంక చిరంజీవి యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల రేషన్ కార్డులో ఉన్న వ్యక్తులకు ఒక్కొక్కరికి 6 కిలోలు చొప్పున బియ్యాన్ని అందజేస్తాము అన్నారు. దేశం లోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాం గ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఆకలితో అలమటిస్తున్న వారికి అండగా ఉండేందుకే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని అన్నారు. నిరుపేదలకు సన్న బియ్యం అందిం చాలన్న సంకల్పంతో రేవంత్ రెడ్డి సాహొసపేతమైన నిర్ణయం తీసుకున్నారు అని అన్నారు. గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో నిరుపేదలకు సన్న బియ్యం అందిస్తాం అన్న ఆలోచన కూడా లేకుండా పోయింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు యూసుబ్,మల్లేశం, చంద్రయ్య, తిరు పతి వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ మండల అధ్యక్షులు మిట్టపల్లి మహేష్, ఓబీసీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి కోనేటి కర్ణాకర్, మండల సేవాదళ్ ఉపా ధ్యక్షులు జేరిపోతుల బాబు, మల్యాల శీను, నాయ కులు జేరిపోతుల రాజేందర్, గౌరబోయిన స్వామి, ఎండి సలీం, కొలను గణేష్, రాజు, పరకపల్లి అశోక్, రాజయ్య, యాదగిరి పాల్గొన్నారు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in